ప్రజాశక్తి

Entered

అక్టోబర్ 8, 2006

సైబర్ నేరాలకు చెక్



హ్యాపీ బర్త్‌డే

(8.10.2006 నుంచి 14.10.2006వరకు)

జి. హేమంత్(బన్ని)
2సం॥, అక్టోబర్-9
లక్ష్మి-సతీష్
జంగారెడ్డిగూడెం-ప॥గో॥

సిహెచ్.చాందిని
8సం॥, అక్టోబర్-9
కళావతి-సత్యనారాయణ
మధిర-ఖమ్మం

ఎం. మహేందర్
అక్టోబర్-8
శారద-మల్లికార్జున్
హుస్సేన్‌పురం-కడప

నాని
అక్టోబర్-9
సరస్వతి-సుధాకర్
గార్గేయపురం-కర్నూల్

ఎస్. వైష్ణవి
అక్టోబర్-11
వాణి-సురేష్‌బాబు
రాజోలి-కర్నూలు

అబ్జల్
అక్టోబర్-14
ఆయేషా-అబ్దుల్‌ఖాదర్
కడప

అర్యాన్
అక్టోబర్-14
ఆయేషా-అబ్దుల్‌ఖాదర్
కడప

పి. తులసి
1సం॥, అక్టోబర్-13
మంజుల-అంజయ్య
ధర్మన్నగూడ-రంగారెడ్డి

జి.వి. రామన్
6సం॥, అక్టోబర్-14
రజిత-మోహన్
వైరా-ఖమ్మం

ఎస్. ప్రమోద్
5సం॥, అక్టోబర్-14
నాగవేణి-జగన్నాధరావు
బిహెచ్‌పివి కాలనీ-విశాఖ

విఘ్నేష్
సుధారాణి-నాగరాజు
ఆత్మకూరు-నెల్లూరు

ఎస్. జయేష్‌రెడ్డి
3సం॥, అక్టోబర్-2003
పుష్పలత-రవీందర్‌రెడ్డి
భద్రాచలం-ఖమ్మం

పి. దేవిశ్రీ
ప్రశాంతి-శ్రీనివాస్
రాంనగర్-హైదరాబాద్

బి. శ్రీరమ్యప్రవల్లిక
రమాదేవి-సాంబశివరావు
విజయవాడ

కె. రాకేష్
3సం॥, అక్టోబర్-2003
సావిత్రి-పెద్ద వెంకటేశ్వర్లు
రిక్కాబజార్-ఖమ్మం

కె. మాధవి
3సం॥, అక్టోబర్-2003
సావిత్రి-పెద్ద వెంకటేశ్వర్లు
రిక్కాబజార్-ఖమ్మం



మారుతున్న సామాజిక వ్యవస్థ

మన అతిథి గురించి...

పేరు	:	వంగాల గోపాల్‌రెడ్డి
ప్రస్తుతం	:	కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్
పుట్టింది	:	1.11.1952, వంగాలపల్లి, వరంగల్ జిల్లా
చదువు	:	ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.
అభిరుచులు	:	పుస్తకాలు చదవడం, సామాజిక సేవ
నచ్చనివి	:	సూటిగా మాట్లాడనివారు
ఇష్టమైన ఆహారం	:	తెలంగాణ వంటకాలు

భారతీయ సామాజిక వ్యవస్థలో 1999 నుంచి అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన గ్లోబల్ పవనాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేశాయని చెప్పవచ్చు. సరళీకృత ఆర్థిక విధానం భారత సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రోజువారి కార్యక్రమాలపై తీవ్ర ప్రభావం చూపింది. గ్లోబల్ ప్రపంచంలో మన సంస్కృతీ సంప్రదాయాలు ఎల్లలను దాటిపోతున్నాయి. మారుతున్న కాలంలో మన వ్యవసాయ విధానాలలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వంగడాలను సృష్టించాల్సిన అవసరముంది. భారతీయ సామాజిక జీవనంలో ప్రస్తుత ఐటి విప్లవం ఎంతగానో ప్రభావితం చేస్తోంది. ఇందుకు అనుగుణంగా మనం కూడా మారాలి. మన విద్యా విధానంలో మార్పులు రావాల్సిన అవసరముంది. ఇందులో భాగంగానే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులను ఇటీవల రాష్ట్ర ఉన్నత విద్యామండలి కొన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రారంభించడానికి అవకాశం ఇచ్చింది. ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకోవాలంటే మన విద్యార్థులు కమ్యూనికేషన్ పరంగా నైపుణ్యం పెంపొందించుకోవాలి. మాతృభాషతోపాటు ఆంగ్ల భాషను నేర్చుకుంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. ప్రపంచంలో భారతదేశం గొప్ప ప్రజాస్వామిక దేశం. మనకు చాలినన్ని వనరులున్నప్పటికీ పెరుగుతున్న జనాభా వల్ల అవి తరిగిపోతున్నాయి. 2020 నాటికి భారత దేశ జనాభా చైనాను మించిపోతుంది. కనుక ఇప్పటి నుండే మనం జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఈ సంచికలో...

టపా	...	2
మనమూ మన నమ్మకాలు ...		4
సలహాలు	...	5
ఇంటి సంగతులు	...	6
క్యాంపస్ ఛాట్	...	10
సినిమా కబుర్లు	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...

ఇలా వుందామా... 7

ఇంతేనా?!

సీరియల్ 8

తెలుగుగడ్డ

కథ 18

భయం

టీ బ్రేక్	...	21
మనసా... తెలుసా	...	22
విజ్ఞాన వీచిక	...	23
కొత్త పుస్తకాలు	...	24

హర్షణీయం

సెప్టెంబర్ 24 నాటి 'అట్టమీది కథ'లో ఇవాళ్టి టివి ప్రపంచంలో డబ్బు బంగారం అంటూ ఉచితంగా ప్రేక్షకులకు వెదజల్లుతున్న వైనాన్ని వివరించారు. దీని వెనుక పూర్వాపరాలను వివరణాత్మకంగా విశదీకరించే ప్రయత్నం చేశారు. 'టర్నింగ్‌పాయింట్' జీవితంలో విజయం సాధించాలనుకునేవారికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. హరి కార్టూన్ల సంఖ్య బాగా తగ్గటం పత్రికలో లోటుగా అనిపించింది. 'విజ్ఞాన వీచిక'లో ప్రస్తావించినట్లు యుద్ధాలతోనే గాక, పర్యావరణాన్ని పాడుచేయడం ద్వారా ప్రపంచ మానవాళికి అమెరికా చేసే హాని అంతాఇంతా కాదు. ఇంకా ఇంటిసంగతులు, ఇలా ఉందామా, క్యాంపస్‌ఛాట్ మమ్మాకట్టుకున్న ఇతర శీర్షికలు. సినిమాకబుర్లు శీర్షిక రొటీన్ సినీకాలమ్‌గా కాక ఈ రంగంలో ప్రముఖుల మనోభావాలను వెలువరించే విధంగా విభిన్నంగా ఉండడం హర్షణీయం.

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం.

వివరిస్తే బాగుండేది

ర్యాగింగ్ పేరుతో సీనియర్లు చేస్తున్న ఆగడాల వల్ల తల్లిదండ్రులు తమ పిల్లల్ని కాలేజీకి పంపాలంటేనే భయపడుతున్నారు. ఈ మాట వాస్తవం. ఇంటిసంగతులు శీర్షికలోని 'పలాయనం వద్దు' దీనికి అద్దం పట్టింది. ర్యాగింగ్‌కు భయపడి పిల్లలను కాలేజీకి పంపకపోతే, వారు ఉన్నత చదువులు ఎలా అభ్యసిస్తారు, వారి కలలను ఎలా సాకారం చేసుకుంటారు లాంటి సంగతులను ఈ శీర్షికలో చక్కగా వివరించారు. ర్యాగింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో కూడా వివరిస్తే బాగుండేది.

విజయ, అనకాపల్లి.

కృతజ్ఞతలు

మధుమేహం వల్ల కలిగే దంతసమస్యలను గురించి 'ఆరోగ్యం' శీర్షికలో విపులంగా చర్చించారు. కృతజ్ఞతలు. మధుమేహం అనేది కేవలం ఒక వ్యాధికాదని, అనేక రోగాల సమాహారం అని తెలుసుకున్నాం. 'పలాయనం వద్దు'లో చెప్పిన విధంగా ప్రవర్తించే తల్లిదండ్రులు చాలామందే ఉన్నారు. ర్యాగింగ్ వల్ల తమ పిల్లలు తమకు దూరమవుతారేమో అనే బెంగ వారిని నిరంతరం వేధిస్తూ ఉంటుంది. సమస్యకు పరిష్కారాన్ని ఆలోచించాలి గానీ పలాయనం చిత్తగించకూడదన్న విషయాన్ని చక్కగా చెప్పారు.

వేదవ్యాస్, కడప.

అపోహలే

సినిమా కబుర్లు శీర్షికలో 'వివాహంతో జీవితానికి అర్థం పరమార్థం' అంటూ సీనియర్ నటి శ్రీమతి జమున చెప్పిన కబుర్లు ఆసక్తికరంగా ఉన్నాయి. ఆవిడ చెప్పినట్లు ఒకే రంగంలోని వ్యక్తి అయితే అర్థం చేసుకుంటాడు, బయటి వ్యక్తి అయితే అపోహలు ఎదురవుతాయి అనుకోవడం నిజంగా భ్రమ. అర్థం చేసుకోవడం, అపార్థాలు ఎదురవ్వడం అన్నది ఆయా వ్యక్తుల సంస్కారాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది.

ఆర్. రామకృష్ణ, విజయవాడ.

ఆశ్చర్యపోయాం

విజ్ఞాన వీచిక శీర్షికలో 'మంచు' కొస్తున్న ముప్పు చాలా బాగుంది. సముద్రమట్టం పెరగడం వల్ల కలిగే ప్రమాదాన్ని ఇందులో వివరించారు. దీనికంతటికీ కారణం గ్లోబల్ వార్మింగ్, గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలే నని తెలుసుకుని ఆశ్చర్యపోయాం. అట్టమీదికథ 'డబ్బు బంగారం రండీ, తీస్కెళ్లండి' బాగుంది.

శ్రీకాంత్, కర్నూలు.

దారుణం

పిల్లలు బధిరులుగా పుట్టడంలో తల్లిని నిందించడం ఎంతవరకు సబబు? 'ఇలాంటి బిడ్డని కంటావా?' అంటూ ఆమెని వేధించడం చాలా దారుణం. ఇంటిసంగతులు శీర్షికలో 'పలాయనం వద్దు' అంటూ జీవితాన్ని ఎదిరించి బతకాలని చాలా చక్కగా చెప్పారు.

పి. నీరజ, తెనాలి.

ఇలాంటి చిన్నారులెందరో...

ఈ వారం కథ 'ఇదో సర్కస్'లో చిన్నారి మురళి మనోవేదనను చక్కగా వివరించారు. తమ పిల్లాడు టాలెంటెడ్ అని నిరూపించాలని మురళి తండ్రి అనుకుంటాడే కానీ అతని అందమైన బాల్యాన్ని చేజేతులా నాశనం చేస్తున్నానన్న విషయాన్ని గ్రహించడు. ఇలాంటి తల్లిదండ్రుల చేతిలో నలిగిపోతున్న చిన్నారులెందరో...

కవిత, కామాక్షి, తిరుపతి.

విలువైన సమయం

అట్టమీది కథ 'డబ్బు బంగారం రండీ తీస్కెళ్లండి...' బాగుంది. కెబిసి కార్యక్రమం విజయవంతమైన అనంతరం పుట్టగొడుగుల్లా ఇలాంటి కార్యక్రమాలు పుట్టుకొచ్చాయి. పట్టుకుంటే పట్టుచీరలాంటి ప్రోగ్రాములకు నంబర్ కలపడం కోసం నిజంగా ఎంతోమంది తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు.

కల్యాణి, తిరుపతి.

బాధ్యత

'ఇలా ఉందామా'లో బధిరుల పట్ల మనకు ఉండాల్సిన బాధ్యతను చాలా చక్కగా వివరించారు. ఇంటి సంగతులు, క్యాంపస్ ఛాట్ ఆసక్తికరంగా ఉన్నాయి. బాలనేస్తాల సెంటర్‌స్ప్రెడ్ బాగుంది. సినిమా కబుర్లు బాగున్నాయి. వంటలు చదువుతుంటేనే ఘుమఘుమలాడుతున్నాయి.

రమ్య, వర్ధిని, రాజమండ్రి.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/- కే



లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	రూ.
రూ.130/-	రూ.170/-	రూ.210/-	510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ. 150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్కసీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

- కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

3880

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

మనమూ- మన నమ్మకాలు

రుక్మిణి

ప్రకటనల ప్రభావం

భవిష్యత్, వర్తమానాలు కంప్యూటర్లో చూసి చెప్తాం అంటాడు మరో ప్రకటనలో. చిత్రంగా జనం నమ్ముతారు. నష్టపోతారు. అందుకే ప్రకటనలను విజ్ఞతతో చూడాల్సింది, సహేతుకతను తర్కించుకోవాల్సింది మనమే!

"**నే**నబద్ధం చెప్పలేదురా... పేపర్లో పడింది. కావాలంటే చూస్కో" అనేవారు చాలా మందున్నారు. వార్తల సంగతి వదిలేయండి. ఇది వినిమయ సంస్కృతి బాగా వ్యాప్తి చెందుతున్న కాలం. ఉత్పత్తిదారులు, సరుకుల ఉత్పత్తి, మార్కెట్లు, బ్రాండ్ అంబాసిడర్లు, యాడ్ ఏజెన్సీలు, కోర్కెల విశృంఖలరూపం, మన జేబులు ఖాళీ... దీన్నీ వదిలేద్దాం. కొన్ని ప్రత్యేక ప్రకటనలు నా చిన్నతనం నుండీ చూస్తున్నాను.

"ఏవండీ... మీకో పార్సిలు వచ్చిందట నిన్న పోస్టుమాన్ వచ్చిపోయాడు!" శ్రీమతి భామ నెమ్మదిగా అంది.

"మరి తీసుకున్నావా... ఏదీ " యధాలాపంగా అన్నాను.

"అహ... అది వి. పి. పార్సిలట... డబ్బేదో కట్టాలన్నాడు" భామ మూతివిరిచి లోనికి పోయింది.

నేను ఆలోచనల్లో పడ్డాను. దేనికోసం ఆర్డరు చేశాను? టెలీమార్కెటింగు పిచ్చపిచ్చగా పెరిగిపోతున్న రోజులు... అయినా నేను ఏనాడూ దాన్లోకి జొరబడలేదే! నాకు పుస్తకాల పిచ్చి... బహుశా ఏ అయిదారు నెలల కిందట నేనుగానీ ఎవరికైనా పుస్తకాలకోసం రాశానేమో అని సరిపెట్టుకున్నాను.

మర్నాడు పోస్టుమాన్ వచ్చాడు. 150 రూపాయలు చెల్లించి పార్సిలు తీసుకున్నాను. జెల్లాంపూరో లేక బల్లార్‌పూరో అని ఫ్రం అడ్రస్సుంది. ఇంటరెస్టింగ్! పకడ్బందీ ప్లానింగు అనుకుంటూ నెమ్మదిగా అట్టపెట్టెల్ని విడదీశాను. లోపల గడ్డీగాదం... తీశాను. అబ్బో! పిడికెడంత సీసా. ఒక కరపత్రం మాత్రం ఉన్నాయి. ఆ కరపత్రం పైభాగాన 'జ్ఞాపకశక్తి పెరుగుదల లేహ్యాన్ని వాడు విధానం' అని దానికిందేమో వివరాలున్నాయి. నేను తెల్లబోయాను. నాకు జ్ఞాపకశక్తి లేహ్యం?! సీసా మూత విప్పాను. చిక్కని, నల్లని పానకం లాంటి గుజ్జు! వేలితో కాస్త నాకి చూశాను. అది లేతపాకం పట్టిన బెల్లం! తలపట్టుకుని ఆలోచిస్తూ కూర్చున్నాను.

మా పెద్దబ్బాయి కాలేజీ నుంచి హడావుడిగా వచ్చాడు. "అమ్మా... అరె, అది వచ్చిందా? విడిపించారా... హమ్మయ్య" అని వాడు పానకం సీసా అందుకున్నాడు. లోనికి పోబోయాడు. నేను పిలిచాను.

"ఏంట్రా ఇదీ?" అనడిగాను.

"సరస్వతీ మేధో లేహ్యం నాన్నా... ఇది గాని ఓ అరడజను సీసాలు (కోర్సు) వాడితే, మెదడుకేం ఢోకా ఉండదు. విన్నదంతా గుర్తుండి పోతుంది. అంతెందుకు, ఇక పరీక్షలకు ముందు అస్సలు చదవాల్సిన పన్లేదు. విన్నది చాలు. బరబరా రాసేయొచ్చు. మా ఫ్రెండ్సందరికీ ఒకో కోర్సయిపోయింది. హాయిగా పుస్తకాలు తలకిందపెట్టుకుని, కాలిమీద కాలేసుకుని టీవీ చూస్తున్నారు. రెస్టు తీసుకుంటున్నారు!"

నా ఒళ్లు మండిపోయింది. "అది వుత్తి బెల్లం పాకం. అయినా జ్ఞాపకశక్తి మెదడులో న్యూరాన్లు వగైరా వాటికి సంబంధించిన వ్యవహారం. దాంట్లో బెల్లానికేం సంబంధం? ఈ పానకాలు, భస్మాలతో పన్లేదు" అని చడామడా తిట్టా.

వాణ్ణి కూర్చోబెట్టుకుని చిన్నప్పటి నా అనుభవాన్ని వివరంగా చెప్పాను.

ఒక పత్రికలో 'వక్కలను పగలగొట్టు అద్భుతయంత్రం కేవలం పాతిక రూపాయలకే' అనే ప్రకటన చూసి ఆదరాబాదరాగా డబ్బు పంపించాను.

ఒక పార్సిలు వచ్చింది. దాన్ని జాగ్రత్తగా విప్పదీసి చూశా. దాన్లో రెండు పలుగురాళ్లున్నాయి. సూచనల కరపత్రం ఓటి! దాన్లో విపులంగా రాశారు. 'ఒక చిన్న రాయి ఉందిగా... దానిమీద పోక చెక్కనుంచండి. పెద్ద రాయితో ఓ బాదు బాదండి. ఖతం! వక్క ముక్కలు చెక్కలవుతుంది...' ఇదీ అంతేరా, వెధవా" అని జ్ఞానబోధ చేశాను.

మా భామ వారపత్రికలో మరో ప్రకటన చూసింది. 'మహా మహిమాన్విత ఉంగరం' దాన్ని తెప్పిద్దామని ఉవ్విళ్లూరింది. తాటతీస్తానని వార్నింగిచ్చాను. పొడవుపెరగడం, లావుతగ్గడం.. ఇవన్నీ ఇలాంటి పనికిమాలిన బాపతు ప్రకటనలే!

కొన్ని పజిల్సు...సంఖ్యలు... చిన్ని ప్రశ్నలు... అయిదో తరగతి కుర్రాడూ చేయగలడు. వాటిని పూరించి పంపితే ఒక బ్రహ్మాండమైన కలర్ టీవీ ఇస్తాడట. అదీ సగం ధరకే. అందరూ పూరిస్తారు. వాడు పంపిన డబ్బా ముట్టుకోగానే మూడు వక్కలవుతుంది. వెయ్యి పదిహేనువందల క్షవరం! ఇదీ ప్రకటనల దెబ్బ.

పత్రికలకు ప్రకటనలు కావాలి. బొటనవేలు అచ్చు పంపిస్తే భూత భవిష్యత్, వర్తమానాలు కంప్యూటర్లో చూసి చెప్తాం అంటాడు మరో ప్రకటనలో. చిత్రంగా జనం నమ్ముతారు. నష్టపోతారు. అందుకే ప్రకటనలను విజ్ఞతతో చూడాల్సింది, సహేతుకతను తర్కించుకోవాల్సింది మనమే!

✤

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు
న్యాయ సంబంధమైన
ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం
చేయాలో పాలుపోక
సతమతమవుతున్నారా? అయితే వెంటనే
ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.
న్యాయవాది
శ్రీ జి.ఎల్.నరసింహారావు
తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.
మా చిరునామా:
ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం,
ఫ్లైట్ నెంబర్: 1.
అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

డూప్లికేట్ డాక్యుమెంట్లు ఇస్తారా?

సార్, మాది నెల్లూరు జిల్లా, ముమ్మాయిపాళెం గ్రామం. మేం మా పూర్వీకుల నుండి అక్కడే నివసిస్తున్నాం. మా నాన్నగారు కొన్ని పరిస్థితుల కారణంగా నాయుడుపేట మండలానికి చెందిన విన్నమాల గ్రామం వలస వచ్చారు. ముమ్మాయిపాళెంలో మా తాతగారి పేరున 84 సెంట్ల భూమి ఉంది. ఆ భూమిలో 1.18 సెంట్లు తెలుగుగంగ ప్రాజెక్టు భూసేకరణ చేయగా నష్టపరిహారం 18,288/- ఇచ్చారు. మేం అక్కడ లేని కారణంగా ఆ ఊరి తలారి (గుండాల చిన పెంచలయ్య) నష్ట పరిహారాన్ని తీసుకున్నాడు. ఎంఆర్ఓ ఆఫీసులో రికార్డులపరంగా మా తాతగారు, మా నాన్నగార్ల పేరు మీద పట్టా, సర్వే నంబర్లు ఉన్నాయి. తెలుగుగంగ ప్రాజెక్టు అధికారులు మాకు ఎండార్స్‌మెంటు ఇచ్చారు. మా దగ్గర ఒరిజినల్ డాక్యుమెంట్లు లేవు. అందుకోసం నెల్లూరు కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదిస్తే డూప్లికేట్, ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇస్తారా? ఎంఆర్ఓ కోర్టులో దావా వేయమన్నారు. మేం నిరుపేదలం, మాకు ఎలా న్యాయం జరుగుతుందో సలహా ఇవ్వండి.

రావూరు క్రిష్ణయ్య, నాయుడుపేట, నెల్లూరు జిల్లా.



రెవెన్యూ రికార్డుల ప్రకారం ఎవరి పేరిట భూమి ఉంటుందో వారికి లేదా వారి వారసులుగా ధృవీకరించుకున్న వారికి మాత్రమే స్పెషల్ ఆఫీసర్‌గారి వద్ద నుండి డబ్బులు పొందే అధికారం ఉంటుంది. మీరు చెప్పినట్లు ఆ ఊరి తలారి తీసుకునే వీలుండదు. అతడు తీసుకున్నట్లుగా మీరు కలెక్టర్‌గారి ఆఫీసుకెళ్ళి మీ వద్ద ఉన్న పత్రాలు, ఫైల్ నెంబరు వగైరా చూపించి దాని సర్టిఫైడ్ కాపీ తీసుకుని ఎమ్మార్వోగారినుండి నకలు కాపీలు కూడా తీసుకుని దావావేయవలసి ఉంటుంది. అతడే తీసుకున్నట్లయితే పోలీసు స్టేషన్లో అతడి మీద క్రిమినల్ కేసు కూడా పెట్టొచ్చు. మీరు సదరు పేపర్లు పొందాక న్యాయసహాయం కోసం దగ్గర్లోని జిల్లా కోర్టువారిని సంప్రదిస్తే కోర్టు ఖర్చులు లేకుండా 'న్యాయసహాయం' పొందొచ్చు.





ఇంటి సంగతులు

ఇంద్రగంటి జానకీబాల

జీవితం ఖిలీదు

రాంబాబు, రషీదు జనంలోంచి బయటపడ్డారు. ఇద్దరి బట్టలు బాగా నలిగిపోయాయి. రాంబాబు చొక్కా అయితే కొంచెం చిరిగింది కూడా. అది చూసి "నీ చొక్కా చిరిగింది" అన్నాడు రషీద్.

"మా అమ్మ కనిపెట్టిందంటే చంపుకుతినేస్తుంది, ఎందుకు చిరిగిందీ అంటూ" అని చిరిగిన చొక్కాను మళ్ళీ మళ్ళీ చూసుకున్నాడు రాంబాబు.

ఇంతకీ అసలు జరిగిందేమంటే వాళ్ళ అభిమాన హీరో చిత్రం విడుదలైంది. మొదటి ఆట టిక్కెట్టు కోసం ఇద్దరూ విపరీతంగా యుద్ధం చేసి, ఓడిపోయి, వట్టి చేతులతో బట్టలు చింపుకొని బయటపడ్డారు. ఇద్దర్నీ కాసేపు ఆ చిరాకు వెంటాడింది. ఇద్దరూ కాస్త దూరం నడిచి ఒక బడ్డీకొట్టు దగ్గర ఆగి, టీ తాగారు. ఇద్దరి దగ్గరా చెరో పదిహేను రూపాయలు మిగిలాయి.

రషీదు మొన్న మార్చిలో టెన్త్‌క్లాస్ అత్తెసరు మార్కులతో పాసయ్యాడు. రాంబాబు రెండు సబ్జక్టులలో తప్పి, మళ్ళీ కూర్చునే ప్రయత్నంలో ఉన్నాడు. పాసయినా రషీదుకి పై చదువు లేదు, డబ్బులేక. డబ్బు లేకపోయినా రాంబాబుని చదివించాలని అతని తండ్రి ఆశపడ్డాడుగానీ, అతను ఫెయిలై కూర్చున్నాడు. చదువులతో సంబంధం లేకుండా ఇద్దరు స్నేహితులూ కలిసి తిరుగుతారు. ఇద్దరికీ సినిమాలు, హీరోల మీద చాలా పిచ్చి. ఆ జీవితం తమకీ కావాలని కలలుకంటూ, ఆ కబుర్లే చెప్పుకుంటూ సమయం గడిపేస్తూ ఉంటారు. ఇద్దరి మనసులోంచి చదువు ధ్యాస మళ్ళిపోయి చాలా కాలమైంది.

రషీద్ తెల్లగా, చక్కగా ఉంటాడు. నల్లటి ఒత్తైనజుట్టు, పెద్ద పెద్ద కళ్ళు, అందమైన ముక్కు చూడ ముచ్చటగా ఉంటాడు. అందరూ అతను అందమైనవాడని పొగడటంతో బాటుగా సినిమా హీరో అయ్యే అవకాశం ఉందంటారు. ఈమధ్య మిత్రులు 'సినిమాల్లో ట్రై చెయ్యరా' అనడం ఎక్కువైపోయింది. దానివల్ల రషీద్‌కి సినిమా ధ్యాస మరీ పెరిగి పోయింది. చదువుపై శ్రద్ధ తగ్గిపోయి, సినిమా హీరో అయిపోయినట్టు కలలు కనడం ఎక్కువైపోయింది.

రాంబాబు అందంగా ఉండడు. నల్లగా, డొక్కులా ఉంటాడు. గుంట కళ్ళు, చప్పిడిదవడలు.. అయినా సినిమాలో ఏదో ఒకటి అవ్వాలని ఆరాటం. ఇద్దరినీ ఈ సినిమా ఆలోచనే మరీ దగ్గర చేసింది. ఇద్దరూ ఎప్పుడూ సినిమాల గురించి, అందులో ఫైట్ల గురించి, హీరో చేసే వీరోచిత విన్యాసాలను గురించి తెగ మాట్లాడుకుంటూ గడిపేస్తారు. వచ్చిన ప్రతి సినిమా మొదటి రోజునే చూస్తారు. మొదటి ఆట కాకపోతే రెండో, మూడో ఆ సినిమా చూసే వరకు వాళ్ళిద్దరికీ తోచదు. చివరికి రషీద్ హీరోగానూ, రాంబాబు డైరెక్టర్‌గానూ స్థిరపడాలని నిర్ణయించుకున్నారు. చూసిన సినిమాల కథలే చెప్పుకుంటారు. మెగా, సూపర్, సుప్రీమ్ స్టార్లు చేసేఫీట్లు చూసి అవే వూహించుకుంటూ గడిపేస్తున్నారు. వాళ్ళిద్దరికీ అదే దృష్టి. ఇంట్లో మాట్లాడితే "ఏంటా సినిమా పిచ్చి?!" అని కేకలేస్తున్నారు. అందుకే ఎప్పుడూ బయటే ఈ కబుర్లు.

అంతేగానీ, అసలు సినిమా అంటే ఏమిటి? దానిలో పని చేయడానికేం కావాలి? తమ అర్హత ఏమిటి? అని ఆలోచించలేదు. పోనీ దానికోసం తామెలాంటి కృషి చెయ్యాలి? అనేది కూడా ఆలోచించలేదు. సినిమా డైరెక్టర్ కావాలంటే చదువు, సంధ్యా ఏమీ అక్కరలేదని రాంబాబు నమ్మాడు. ఇంక రషీదు తను అందంగా ఉంటాడు కాబట్టి ఇంకేమీ అవసరంలేదని నిశ్చయించుకున్నాడు.

మళ్ళీ మళ్ళీ రాసినా రాంబాబు పరీక్ష పాసవలేదు. రషీదుకు ఎక్కడా పని దొరకలేదు. దొరికినా చిన్నచిన్న పనులు తాను చెయ్యబోనని ఇంట్లో కచ్చితంగా చెప్పి, తండ్రి చేత తన్నులు, తల్లి చేత చివాట్లు తిన్నాడు. అయినా మొండికేసి పోయాడు.

ఆరోజు సినిమా టికెట్లు దొరకలేదని ఇద్దరూ కసిగా అందర్నీ తిట్టుకుంటూ, టీ తాగి నడక ప్రారంభించారు. వారొచ్చే దారిలో రైల్వే ట్రాక్ పైన వంతెన ఉంది. దానిమీద నడుస్తుంటే కింద ఆగి ఉన్న గూడ్సు బండి కనిపించింది.

"ఇక్కణ్ణించి దాని మీదికి దూకాలి" అన్నాడు రాంబాబు.

"ఎలా" అన్నాడు రషీదు.

"మరి సినిమా అంటే అదే" అన్నాడు రాంబాబు.

"ఒక పందెం... ఎవరు సరిగ్గా దూకుతారో వాళ్ళకి రెండోవాళ్ళు పదిహేనురూపాయలివ్వాలి"

సరే అంటే సరే అనుకున్నారు. "నేను డైరెక్టర్ని కదా, ఎలా దూకాలో చూపిస్తా.. నువ్వు దూకెయ్" అంటూ రాంబాబు దూకేశాడు.

కాళ్ళు చచ్చుపడి కదల్లేక, దొర్లి కింద పడ్డాడు.

అసలేం జరిగిందో అర్థం చేసుకోకుండా రషీదు కూడా దూకేశాడు. అయితే అతనికి ఒక కరంట్ వైరు అడ్డం తగిలి, ముఖం, మెడ, చేతులు కాలిపోయి కేకలు వేస్తూ కింద పడిపోయాడు.

ఇద్దరికీ వైద్యం చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది వీళ్ళ సినిమా కథ విని అవాక్కయి పోయారు. తల్లిదండ్రుల దుఃఖానికి అవధి లేకుండా పోయింది.

రాంబాబుకి కాళ్ళు విరిగాయి. అందమైన రషీదు ముఖం కాలిపోయి అంద వికారంగా తయారైంది.

ఏ సినిమా చూసినా కాల్చుకోవడం, నరుక్కోవడం, అసాధ్యమైన ఫీట్లు చేసి ప్రేక్షకుల్ని భయభ్రాంతుల్ని చేయడం, ఆశ్చర్యంలో ముంచెత్తడం కనిపిస్తున్నాయి. బాగానే ఉంది. దీని ప్రభావం యువత మీద ఉంటుందా, ఉండదా అనే ప్రశ్నకి జవాబు ఎవరు చెప్తారు?!

మంచి చెడ్డలు గ్రహించలేని పసి వయసులో, సాధ్యాసాధ్యాలు తెలుసుకోలేని టీనేజ్‌లో పిల్లల్ని కాపాడుకోవడం నిజంగా తల్లిదండ్రులకు అగ్ని పరీక్షే.

ఇలా వుందామా...

వి. నాగరత్న

ఇంతేనా?!

అమెరికా, జపాన్, బ్రిటన్ లాంటి విదేశాలకు వెళ్ళొచ్చిన మనవాళ్ళు అనేకమంది అక్కడి రోడ్లెంత క్లీన్ అండ్ గ్రీన్‌గా వుంటాయో చెప్తుంటారు. ప్రీతిష్‌నంది అయితే పారిస్ గురించి రాస్తూ ఏకంగా "ఆ రోడ్లెంత శుభ్రంగా వుంటాయంటే పళ్ళెం లేకుండా కిందే అన్నం పెట్టుకు తినొచ్చు" అన్నారు. ఇంకా అక్కడ తనకెదురైన అనుభవంగురించి కూడా సరదాగా రాశారు. అదేంటంటే...

పల్లీలు ఇష్టపడని వాళ్ళెవరు చెప్పండి?! అలాంటివాళ్ళు దాదాపు మన చుట్టుపక్కల వుండరు. వేయించిన వేరుశనక్కాయలు ఒలుచుకు తింటుంటే స్వర్గానికి అంగుళం దూరంలో వున్నట్టుండదూ?! పాపం అదే చేశాడాయన. పేవ్‌మెంట్‌మీద నడుస్తూ కాయలు ఒలుచుకుని తింటూ, కనిపించిందల్లా నిశితంగా పరిశీలిస్తూ మొత్తానికి తాను బసచేసిన హోటలుకు చేరి తలుపు మూసుకున్నాడో లేదో కాలింగ్‌బెల్ మోగిందట. పరాయిదేశంలో తనను వెతుక్కుంటూ వచ్చినవాళ్ళెవరని అబ్బురపడ్తూ తలుపు తీస్తే ఎదురుగా ఆ దేశపు మగువ. ఏమిటి సంగతి, ఎందుకొచ్చిందబ్బా అని తెల్లబోయి చూసేంతలో చేతిరుమాలుతో కట్టిన ఒక చిన్న మూట చేతిలో పెట్టి చిన్నపాటి క్లాస్ పీకి, ఇంకెప్పుడూ ఇలా చేయకని హెచ్చరించి, క్షణంలో వెళ్ళిపోయింది. ఇంతకీ ఆ మూటేంటో అర్థమైందిగా. ఆయన అప్పటివరకూ తిన్న వేరుశనగ తొక్కలు! లేకపోతే ఫ్రాన్స్ కరెన్సీ తెచ్చిస్తుందా మరి?!

నిజంగా ఆవిడ నేర్పును, ఓర్పును మెచ్చుకుని తీరాలి కదూ?! అంత వివేకంగా గుణపాఠం నేర్పాక విజ్ఞులైనవాళ్ళు మళ్ళీ అలాంటి పొరపాటు చేయగలరా? అదే మనమైతే ఎలాంటి ఘోరాలు చూసినా అసలు పట్టించుకోం. ఎందుకంటే మనలో చాలామందిమి రోడ్లమీద కాండ్రించి ఉమ్మేస్తాం. అరటిపండు తిని తొక్క పడేస్తాం. ఇంకా ఎలాంటి గలీజైనా సరే ఇష్టారాజ్యంగా పడేసి చేతులు దులుపేసుకుంటాం. అవతలివాళ్ళు చీదరించుకుంటారో, కాలుజారి పడి నడ్డి విరగ్గొట్టుకుంటారో, ఇన్‌ఫెక్షన్ల బారినపడ్తారో... అదంతా మనకు అనవసరం.

మొన్నోరోజున పొద్దున్నే కూరగాయల బండొస్తే కిందికి దిగి వెళ్ళాను. పక్క బ్లాకావిడ కూడా బుట్ట పట్టుకుని నెమ్మదిగా వస్తోంది. ఇంతలో పై ఫ్లాటావిడ టీపొడరు, ఉల్లిపాయ పొట్టు లాంటి చెత్తంతా నింపిన కవర్ బాల్కనీలోంచి కిందికి విసిరేయడంతో ఆవిడ తలమీద, భుజంమీద పడి, ఘోరంగా తయారైంది. ఆ క్షణంలో ఆవిణ్ణి చూస్తే నిజంగా జాలేసింది. తర్వాత హోరాహోరీగా వాగ్యుద్ధం జరిగిందనుకోండి, అది వేరు.

పోతే ఒకరోజు లకడీకాపూల్లో తొమ్మిదో నంబర్ బస్ దిగి ఆరోనంబరెక్కడానికి పరుగులాంటి నడకతో వెళ్తోంటే ఓ గడ్డపాయన ఊహించనివిధంగా బస్‌లోంచి ఉమ్మేశాడు. ఆ పాన్ ఉమ్మి అంతా నా డ్రెస్‌మీద పడి ఎంత రోతపుట్టిందో మాటల్లో చెప్పలేను. తినేసేలా చూస్తూ 'స్కౌండ్రల్' అంటూ అరిచాను. "సారీ, సారీ, నై దేఖా' అన్నాడు. ఐతే మాత్రం ఆ మాటతో పడిన మరక తుడుచుకుపోతుందా? కలిగిన అసహ్యం మాయమైపోతుందా? వేసుకున్న ప్రోగ్రామంతా క్యాన్సిల్ చేసుకుని ఇంటికి తిరిగెళ్ళిపోయాను. ఆ మురికివీరుడు ఒకరిమీద పడ్తుందనో, పడాలనో అనుకోకపోయుండొచ్చు. కానీ అది మనుషులు తిరిగే చోటు కాదా?! అంత నిర్లక్ష్యవైఖరేంటి? అలా మనకే జరిగితే అనే జ్ఞానం ఎందుకుండదు?!

ప్రత్యక్షం కావచ్చు, పరోక్షం కావచ్చు. కానీ ఇలాంటి అనుభవాలకేం లోటుండదు. ఇతర్లను చూసి కూడా మంచి అలవాట్లు నేర్చుకోవాలనుకోం. రోడ్ల పక్కన మొక్కజొన్న కండెలు అమ్ముతుంటారు. వాటి ఆకులు, గింజలు తినేసిన కండెలు అన్నీ గుట్టలుగుట్టలుగా పడివుంటాయి. మిర్చి బజ్జీల బండి లేదా చాయ్ బడ్డీ వుందంటే ఇక అక్కడంతా నానా చెత్తా, రొచ్చూ తయారౌతుంది. ఈగలు, బొద్దింకలు లాంటి నానా క్రిమికీటకాలు చేరి ఆ పరిసరాలు నానా భీకరంగా వుంటాయి. అయితేనేం వాటిని లక్ష్యపెట్టం. అవే తింటాం, తాగుతాం. ఇలాంటివి ఆరోగ్యానికి హానికరం అని పొరపాటున ఎవరైనా చెప్పబోతే 'ఆ.. మాకు తెలీదా? ఇలాంటివి చెప్పడానికో, రాయడానికో బాగానే వుంటాయి, పాటించాలంటే కుదుర్తుందా? ఇప్పుడు బజ్జీలు తినడానికి తాజ్‌కృష్ణాకి, టీ కోసం ప్యాలెస్ హైట్స్‌కి పరుగుతీయాలా? అదంతా కుదిరే పనా? కానప్పుడు ఇవన్నీ మామూలే తప్పదులెద్దూ' అని సరిపెట్టేసుకుంటాం. 'సర్లెద్దూ, అయినా మనం పీల్చే గాలి అంత స్వచ్ఛంగా అఘోరించిందా? అలాని ఆక్సిజన్ సిలిండర్ వీపున తగిలించుకుని పైపు బిగించి పీల్చాలంటే కుదుర్తుందా?' అని వాదనకూ దిగుతాం.

ఇంతేనా?! మనం ఇలా సమర్థించుకుని ఇతర్ల నోళ్ళు మూయించగలం కానీ మనల్ని మనం మోసం చేసుకోగలమా? మన రోడ్లు, పరిసరాలను బాగా వుంచుకోవాల్సిన బాధ్యత మనది కాదా? ఎవరికి వాళ్ళు చెత్త పడేయకుండా జాగ్రత్తపడితే ఆటోమాటిగ్గా రోడ్లన్నీ పరిశుభ్రంగా, కడిగిన ముత్యాల్లా వుండవా? ఇది ఆలోచించాల్సిన విషయం కాదా? ఒకసారి మనల్ని మనం ప్రశ్నించుకుంటే చాలు, ఇతర్లకు సమాధానం ఏమీ చెప్పనవసరం లేదు.

సీరియల్

గొల్లపూడి నారాయణరావు



జరిగిన కథ

హవల్దారు పురమాయింపుతో రెచ్చిపోయిన సిపాయిలు చింతబరికెలతో ప్రజలపై విరుచుకుపడ్డారు. ఆ దెబ్బలకు తాళలేక పెడబొబ్బలు పెట్టసాగారు వాళ్ళు. ఇదేం అన్యాయమని అడిగినందుగ్గానూ బ్రహ్మారెడ్డిని చావుదెబ్బలు కొట్టారు. ఒకపక్కన రోదిస్తూ కూడా ఉక్రోషంగా తిట్లకు దిగాడు బ్రహ్మారెడ్డి.

(38వ భాగం)

బ్రహ్మారెడ్డి చేతులెత్తి దండం పెట్టాడు. "అయ్యా వీడికీ, నాకూ పడదు. అందుకే నన్ను చావగొడ్తున్నాడు" అన్నాడు.

హవల్దారు నవ్వాడు. పటేలు వైపుకు చూశాడు. పటేలు పళ్ళు కొరుకుతూ నిల్చున్నాడు.

"వీడు అడిగినప్పుడల్లా లంచాలు ఇవ్వలేదని నన్ను కొట్టిస్తున్నాడయ్యా. పెద్ద దొరలు విచారించండి" అన్నాడు బ్రహ్మారెడ్డి తిరిగి.

"తప్పుడు కూతలు కూస్తే ఇంకా తన్నిస్తాను" అన్నాడు పటేలు రోషంతో.

బ్రహ్మారెడ్డి కాండ్రించి ఉమ్మివేశాడు. "ఒరే పటేలు, నువ్వు యమలోకంలో పురుగుల గుంటలో పడ్తావురా, నా కన్న తల్లి సామ్రాజ్యాన్ని నిలువునా పొట్టన పెట్టుకున్నావు. నీవు మనిషివిగాదు. వావివరుసలు తెలియని రాక్షసుడివి" అన్నాడు.

పటేలు హవల్దార్ వైపుకు చూస్తూ "చూశారా? ఒకవైపున దెబ్బలు తింటూనే వీడింత పొగరుగా మాట్లాడుతున్నాడు" అన్నాడు.

"మొండి మనిషి" అన్నాడు హవల్దార్ నవ్వుతూ.

"తమరు నవ్వడం చూసి వాడికి మరీ అలుసయింది" అన్నాడు పటేలు.

హవల్దారు పటేలు వైపు చురచురా చూశాడు.

"వాణ్ణి చంపెయ్యమంటావా?" అన్నాడు.

దాంతో పటేలు మారుమాట లేకుండా తలవంచుకున్నాడు.

హవల్దారు బ్రహ్మారెడ్డి వైపు చూస్తూ "నీ పేరేమిట్రా?" అనడిగాడు.

"అయ్యా" అన్నాడు బ్రహ్మారెడ్డి.

"నిన్ను కొట్టనివ్వను"

"సరేనయ్య"

"నువ్విక సర్కారీకి మద్దత్ చేయాలి"

"మద్దత్ ఏమిటయ్యా"

"సర్కారీ ఏదీసెప్తే అదే సెయ్యాలి. శిస్తుల్ కట్టమంటే కట్టాలి"

"వేం శిస్తులు కట్టాం గదయ్యా" సంగం వాళ్లు మా ఇంటికి ఇంతవరకూ రానేలేదయ్యా"

"ఎప్పట్కయినా సంగం వాళ్లతో షరీకయ్యావని తెలిస్తే ఫైరు చేయిస్తా"

"నాలో తప్పుంటే అట్లానే చేయించండయ్యా"

"అచ్చా ఇక నీవు ఇంట్కీ వెళ్లిపో" అన్నాడు హవల్దారు.

బ్రహ్మారెడ్డి హవల్దారుకు సలాం చేసి వీపు సర్దుకొంటూ పటేలు వైపుకు చూశాడు. "ఒక్తిదానికి నన్నిట్లా కొట్టించావు కదూ? ఈ పాపమంతా నీకు కట్టికుడుపకపోదు" అన్నాడు.

పటేలు తల ఇంకో వైపుకు తిప్పుకున్నాడు.

బ్రహ్మారెడ్డి అక్కడ్నించి వెళ్లిపోయాడు.

అప్పటికి చింతబరికల మోపులు నాలుగు ఖాళీ అయిపోయాయి. వాడ జనాభా అంతా దెబ్బలబాధతో గగ్గోలు పెడుతున్నారు. పెద్ద మాదిగ పెంటయ్య గబగబా పరుగెత్తుకుని వచ్చి పటేలు కాళ్లపై పడ్డాడు.

"దొరా రచ్చించండి. బానిసోళ్లం" అన్నాడు.

పటేలు కాలు ఝాడించాడు. పెంటయ్య వెనక్కి విరుచుకపడ్డాడు.

"ఇప్పుడు జ్ఞాపకం వచ్చానట్రా నేను?" అన్నాడు పటేలు.

పెంటయ్య నేలమీద పాకుతూ పోయి ఆయన కాళ్లు గట్టిగా పట్టుకున్నాడు.

"తెలియక చేశాం. శెమించండి దొరా" అని ఏడ్చాడు.

"కల్లబొల్లి ఏడ్పులు ఏడ్చి కాలాన్ని దాటి వెళ్దామనుకుంటాన్నారా? అదేం కుదరదు" అన్నాడు పటేలు.

"ఇంకెప్పుడూ తమరి వెట్టి మరచిపోం"

"నీవంటే సరిపోయిందీ" అన్నాడు పటేలు.

"నేనేకాదయ్యా, అందరితో అనిపిస్తాను మేం చచ్చేదాకా మా మాటలకు తిరుగురానీయం" అన్నాడు పెంటయ్య.

అప్పటికే వాడజనమంతా వచ్చి పటేలు చుట్టూ ముట్టడి చేసింది.

"దొరా రచ్చించండి"

"ఇక మీకు వెట్టి చేయడానికి వస్తాం"

"మీ పనీపాటలన్నీ వెట్టి కిందనే చేసిపోతాం"

"ఇంకెప్పుడైనా గిద్దెడు గింజలు అడిగితే చెప్పుతో కొట్టండి"

అలా వాడజనాభా రోదిస్తూనే మాట్లాడుతుంది. పటేలు మీసాలు

మెలిదిప్పుతూ అందరివైపుకూ గంభీరంగా చూశాడు. ప్రత్యేకంగా సుందరాన్ని పిలిచాడు.

"సుందరిగా, ఇప్పుడు నీవు ఏమంటావురా?" అనడిగాడు.

అప్పటిదాకా కొట్టిన దెబ్బలతో దేహమంతా చిట్లి నెత్తురోడుతున్న సుందరం తలూపి "అందిరతోపాటు నేనూ" అన్నాడు.

"అప్పుడేవో పొగర్లు పోతివిగాదూ"

పెంటయ్య కలిగించుకుని "పిల్లలంజాకొడుకుల్లే దొరా. ఈసారికి మన్నించండి" అన్నాడు.

పటేలు తలూపాడు. "సరే మీరందరూ ఇళ్లకు వెళ్లిపోండి" అన్నాడు. ఆయన మాటలు అనడమే తరువాయిగా కొణతం తెంపిన కుక్కల మాదిరి బిలబిల్లాడుతూ వెళ్లిపోయారు.

వాడవాళ్లందరూ వెళ్లిపోగానే గ్రామం వాళ్లందరూ వచ్చి చుట్టుకున్నారు. అందరిలోకీ ముసలి వృద్ధుడు పుల్లారెడ్డి మాట్లాడాడు. "పటేలూ, ముసలాణ్ణి, నన్ను ఇట్లా కొట్టిస్తున్నావేమిటయ్యా?" అన్నాడు.

పటేలు బగ్గుమని మండిపడ్డాడు. "నేను కొట్టిస్తున్నానురా ముసలి లంజాకొడ్కా" అనరిచాడు.

"ఉన్నోరివాణ్ని, సాటి కులస్తుణ్ని"

"నోర్ముయ్యరా, సాటి కులస్తుణ్నని చెప్పుకోవడానికీ నీకు సిగ్గెక్కడలేదురా? నా ఇల్లు ఉతకకుండా చాకలివాడితో చెప్పి ముగ్గవేయించారు గదూ? ఆ రోజున ఈ సాటి కులస్తులంతా ఏమయ్యారు?" అన్నాడు పటేలు.

"ఆ రోజున మీరంతా భూమ్మీద నిలిచేట్టున్నారు?" అన్నాడు జానకీరాంరెడ్డి

"ఆ నాలుగురోజులు పట్టపగ్గాలు లేకుండా చేశారుగదూ?" అన్నాడు పటేలు.

"పగటి దీపాలు వెలిగించుకుని తిరిగారు గాదూ?" అన్నాడు జానకీరాంరెడ్డి.

"చచ్చినపాముల్ని ఇంకా ఎందుకు చంపుతారు?" అన్నాడు పుల్లారెడ్డి.

"ఊరికినే పోతుందనుకున్నారు? చేసినదానికి అనుభవించవద్దూ?" అన్నాడు జానకీరాంరెడ్డి.

"కొడుకులను కనగానే సరా? ఆంబోతుల మాదిరి పెంచి దేశం మీదికి వదుల్తారా?" అన్నాడు పటేలు.

"దివాణాలన్నీ తేరగా దొరికాయని దోచుకుని రమ్మన్నారూ?" అన్నాడు జానకీరాంరెడ్డి.

వారి మాటలు విని గ్రామ రైతులందరూ దీనంగా ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. పుల్లారెడ్డి ముందుకొచ్చాడు.

"పిల్ల ముండాకొడుకులు మేం చెప్తే వింటున్నారా?" అన్నాడు పుల్లారెడ్డి.

"ఇక నుండి మా కిట్టణ్ణి ఇంటికి రానీయను" అన్నాడు కొండారెడ్డి.

"మా మల్లిగాణ్ణి కూడా కొంపకు చేరనీయను" అన్నాడు పుల్లారెడ్డి.

"మాకీ యమబాధలు తప్పించు"

"మమ్మల్ని కొట్టకుండా చేయి"

"తలా పాతిక రూపాయలు తెచ్చిచ్చుకుంటాం"

ఇలా వారిద్దరూ వంతులు వేసుకుని మాట్లాడారు. చివరి మాటకు పటేలు భగ్గుమని మండిపడ్డాడు. "పాతికరూపాయలు ఎవడికి బిచ్చం ఇస్తార్రా? కొడుకులు దేశమంతా దోసుకువచ్చి ఇళ్ళలో పడేయడం లేదూ?" అన్నాడు.

"పటేలూ, పాపం మాటలు ఎందుకు మాట్లాడుతావు?" అన్నాడు పుల్లారెడ్డి.

మరుక్షణమే అతడి చెంప పైన పటేలు బలంగా కొట్టి "లంజాకొడ్కా పాపపు మాటలంట్రా?" అన్నాడు.

పుల్లారెడ్డి చెంప సర్దుకున్నాడు. కళ్ళవెంట నీరు కారుస్తూ తల వంచుకున్నాడు. మిగతా రైతులందరూ బిక్కుబిక్కుమంటూ నిలబడ్డారు.

"దొంగలంజాకొడుకుల్లారా" అన్నాడు పటేలు.

"మీరు వెళ్లదల్చుకుంటే మనిషికి వందరూపాయలు కట్టి మరీ వెళ్లండి" అన్నాడు తిరిగి.

రైతులందరూ ఆలోచించుకున్నారు. కిందామీదా పడ్డతర్వాత చివరికి వందరూపాయలు ఇచ్చి వెళ్లడానికి సమ్మతించారు. అదే మాటను అందరూ కలిసి పటేలుకు చెప్పారు. పొద్దు పడమర దిశకు తిరిగిపోతుండగా అందరూ ఇళ్లకు వెళ్లిపోయారు. ఆరోజు సాయంత్రం ఆయ్యేసరికల్లా అయిదువేల రూపాయలు వసూలయ్యాయి.



సాయంత్రం బారెడు పొద్దెక్కింది. అప్పుడే కోదండరాంరెడ్డి నెమ్మదిగా కళ్లుతెరిచాడు. లేచి కూర్చోవాలని ప్రయత్నించాడు. కానీ కాళ్లూచేతులూ కట్టివేసి ఉండడంతో ఎటూ కదల్లేకపోయాడు.

"ఏం కావాలిరా?" అడిగాడు దగ్గరలోనేవున్న సిపాయి ఒకడు.

"దాహం అవుతూంది" అన్నాడు కోదండరాంరెడ్డి. అతడు నూతిలోనుంచి మాట్లాడుతున్నట్లుంది.

ఆ మాటలువిని హవల్దారు పటేలును మంచినీళ్లు తీసుకురమ్మని పురమాయించాడు. పటేలు లోపలికి వెళ్లి మంచినీళ్ల చెంబుతో తిరిగొచ్చాడు. అంతలో కోదండరాంరెడ్డి చేతులు, కాళ్లకున్న కట్లూడదీశాడు. కోదండరాంరెడ్డి నెమ్మదిగా లేచి కూర్చున్నాడు. మంచినీళ్ల చెంబును అందుకుని గటగటా తాగేశాడు.

పటేలు వెటకారంగా నవ్వాడు. "పూర్తిగా తాగావే, మా మంచినీళ్లు నువ్వు తాగవనుకున్నాను" అన్నాడు. ఆ మాటలు కోదండరాంరెడ్డి హృదయాన్ని కలచివేశాయి. పైకిమాత్రం మౌనంగానే ఉండిపోయాడు. తలవంచి కూర్చున్నాడు.

"అన్నం తింటావట్రా?" అడిగాడు హవల్దారు.

కోదండరాంరెడ్డి మాట్లాడలేదు.

"అరె తినరా. అన్నం తిన్నాపోతే దెబ్బల్‌కు ఆగలేవు" అన్నాడు హవల్దారు తిరిగి.

కోదండరాంరెడ్డి అప్పటికీ మాట్లాడలేదు. అతడి మౌనమే అంగీకారంగా తీసుకుని పటేలు లోపలికెళ్లాడు. మోతాదు కరీంసాహెబుతో విస్తరి అన్నం పట్టించుకుని వచ్చాడు. కోదండరాంరెడ్డి ముందు పెట్టించాడు.

"అన్నం తినరా" అన్నాడు హవల్దారు.

కోదండరాంరెడ్డి విస్తరివైపు వెర్రిగా చూశాడు. ఆరుబయట గాలికి లేచిన దుమ్ముతో విస్తరి నిండుతూంది. దుమ్ముతో నిండిన అన్నం తినడానికి అతడికిష్టం లేకపోయింది. విస్తట్లో చేయిపెట్టలేదు.

"తినండి మారాజ్" అన్నాడు మోతాదు కరీం. అతడి కంటినిండా నీరు తిరిగింది. కానీ ఎవరూ చూడకుండానే ముఖం పక్కకు తిప్పుకుని పైకండువాతో తుడుచుకున్నాడు.

మోతాదు కరీంవైపు దీనంగా చూశాడు కోదండరాంరెడ్డి. "ఈ దుమ్ములో ఎట్లా తినమంటావురా" అన్నాడు. అతడు కంటినిండా నీరు పెట్టుకున్నాడు.

తినండీ మారాజ్, పేణం నిలబెట్టుకోడాన్ని తినండి" అన్నాడు కరీం.

"బెట్టుసరి పోతున్నాడే" అన్నాడు జానకీరాంరెడ్డి.

"దొరపోకిళ్లు పోతున్నాడు" అన్నాడు పటేలు.

హవల్దారు కోపంతో లేచి నిల్చున్నాడు. "మాకా సువ్వర్. తిన్కపోతే నాల్కపీక్తా" అన్నాడు.

కోదండరాంరెడ్డికి తప్పనిసరయింది. ఇష్టం లేకపోయినప్పటికీ ముద్దముద్దకూ కళ్లుమూసుకు మింగుతూ భోజనం పూర్తి చేసి చేయి కడుక్కొని లేవబోతుండగానే.

"వీడి తాత తీస్తాడా విస్తరి" అన్నాడు పటేలు.

అతడి మాటలకు కోదండరాంరెడ్డి తిరిగి కూలబడ్డాడు. కానీ మోతాదు కరీం ముందుకొచ్చాడు "నేను తీసివేస్తాన్. మీరు లేచిపోండి మారాజ్" అన్నాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల

టైం వేస్ట్...



మీరు కాలేజీ స్టూడెంట్సా? మీ ఫ్రెండ్స్ ఎవరో చెబుతారా? అరుణ్, ప్రమీల, అనుష్క... అంటూ అడిగీఅడగ్గానే లిస్టవుట్ చేసేస్తున్నారు, మరి స్నేహితులు ఎలా పరిచయమౌతారో కాస్త చెప్పగలరా? ఇదో ప్రశ్నా... అని మొహం చిట్లించుకుంటున్నారా? పోనీ నేనే చెబుతాను... క్లాస్‌రూంలోనో, లైబ్రరీలోనో అయిన పరిచయం కాస్త స్నేహంగా మారింది కదూ. యస్... ఇదే మీ సమాధానమా? "ఉఫ్... అరె యార్... దీన్లో స్పెషాలిటీ ఏం లేదోయ్... ఇట్స్ ఎ ఓల్డ్ ఫ్యాషన్" అంటూ కొట్టిపడేస్తోంది నేటి యువతరం. మరి... స్నేహితులెలా పరిచయమౌతారు? ఇప్పుడు ఇది మీ ప్రశ్న కదూ... ఫోన్, నెట్, పార్టీస్, బస్టాండ్, జిమ్, థియేటర్, కాఫీ షాప్ వగైరా వగైరా... అని చెబుతున్నారు చాలామంది టీనేజర్స్.

క్లాస్‌మేట్స్ ఫ్రెండ్సయితే ఎటువంటి సమస్యలూ రావు. ఎందుకంటే... ఎప్పుడూ మనం వారి కదలికల్ని గమనిస్తూనే ఉంటాం. వారి భావాలూ, అభిప్రాయాలూ తెలిసిపోతూనే ఉంటాయి. నచ్చితే కంటిన్యూ... లేదా కట్... కానీ పైన చెప్పిన పద్ధతుల్లో పరిచయమైన వారి సంగతో... వారి మనసులో ఏముందో ఎలా గ్రహించాలి. మాటల్లోని అంతరార్థం ఎలా అర్థం చేసుకోవాలి. వారి మాటలు ఎలా ఉంటాయి? ఎంతగా బాధిస్తాయి...తెలుసుకోవాలంటే...

"టైం వేస్ట్..." ఈ పదాన్ని మీరెప్పుడైనా ఉపయోగించారా? నెంబరాఫ్ టైమ్స్... అన్నదే మీ సమాధానమా... నా రెస్పాన్సు అదే. ఎవరైనా ఇలా అంటున్నప్పుడు విన్నారా? అప్పుడు మీకేమనిపించింది. 'ఎవరో.. ఎవరితోనో అంటుంటే ఏమీ అనిపించదు కానీ మనతో అంటేనే బాధగా ఉంటుంది' అంటోంది స్వాతి. అదేనండీ మీతో మాట్లాడడం టైంవేస్ట్ అనో, మీకు ఫోన్‌చేయడం బిల్ వేస్ట్ అనో మీ ఫ్రెండ్స్ అన్నారనుకోండి... మీ ఫీలింగ్సేంటి? స్నేహితులు అలా అనడమా? ఇంపాజిబుల్ అనుకుంటున్నారా? ఇట్స్ పాజిబుల్ అని చెబుతోంది ఈ అమ్మాయి అనుభవం.

"అతను నెట్ ఫ్రెండ్... ఓ ఇంజనీరింగ్ స్టూడెంట్... మెయిల్స్‌తో మా స్నేహం మొదలైంది. మొబైల్ నెంబర్లు ఇచ్చుకునే వరకూ బాగానే ఉంది. ఇద్దరం ఫోన్ చేసుకునే వాళ్లం. ఓరోజు... ఫ్రెండ్షిప్ డే. ఇద్దరం కలిశాం. పెద్దగా పరిచయం లేదు. అయినా సందర్భం కదా అని అతనికి కట్టానో ఫ్రెండ్షిప్ బ్యాండ్. ఇప్పుడనిపిస్తోంది అంత అవసరమా అని. ఆ తర్వాత అతని స్నేహం రంగులు మారింది. స్నేహానికీ కొన్ని హద్దులుండాలి. అప్పుడే అది ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్‌షిప్ అవుతుంది. అదే అతనితో చెప్పాను. అంతే! అప్పట్నించీ నో ఫోన్స్, నో ఛాటింగ్, నో మెసేజెస్. అసలేమైందితనికి? చదువులో పడి అతని విషయం తాత్కాలికంగా మర్చిపోయాను. ఓరోజు... 'మా కాలేజీ ఆన్యువల్ డేకి అతన్ని పిలుద్దామని ఫోన్ చేశాను. ఎందుకీ మధ్య ఫోన్ చేయట్లేదని ఆరా తీశా... ఎందుకు టైం వేస్ట్... ఆనక ఫోన్‌బిల్ దండగ. ఇది అతని సమాధానం. ఎవరో చెళ్లున చరిచినట్లనిపించింది. అంటే... కేవలం డేటింగ్ కోసమే స్నేహం చేశాడా? ముక్కూ మొహం తెలీని వ్యక్తితో ఇంత మాట పడ్డానే అని బాధేసింది. అతనికెలాంటి సమాధానం చెప్పాలో వెంటనే తట్టలేదు. అతను ఫంక్షన్‌కు రాలేదు. నేనూ వస్తాడని ఊహించలేదు. "నాతో మాట్లాడాలనీ, పరిచయం పెంచుకోవాలనీ కోరుకునేవారు చాలామంది. అలాంటిది... ఇతను నా ఇగోమీద దెబ్బ కొట్టాడు. నేనెలా ఊరుకుంటాను... ఇతనికెలాగైనా బుద్ధి చెప్పాలి.. ఇదే విషయాన్ని చాలా రోజులు ఆలోచించాను. టైం వేస్టట... ఎంత ఈజీగా అనేశాడు. "ఎందుకు? బిల్‌దండగ. వదిలేద్దూ" ఇదీ నా ఫ్రెండ్స్ సజెషన్... అయినా నేను విన్లేదు. నేనే అతనికి ఫోన్ చేశాను. ప్రతీకారం తీర్చుకోవాలిగా.... కొంచెంసేపు మామూలుగానే మాట్లాడాను. మాటల మధ్యలో "నీకస్సలు ఫ్రెండ్స్‌తో మాట్లాడడమే రాదు. బహుశా కంప్యూటర్ కోడింగ్ చేసీ చేసీ యాంత్రికంగా మారిపోయినట్టున్నావు. నీకు మనుషుల మనస్థత్వాలు, వారి భావాలు అస్సలు అర్థంకావు... ఇంతకీ మీవాళ్లు నిన్నెలా పెంచారు బాబూ... ఇంత మెటీరియలిస్టిక్‌గా ఉన్నావ్..." అనాల్సిన నాలుగూ అనేశా. 'నా స్నేహితులు నాకు మైండ్ ఉందనుకునేవారు. నువ్వు సరిగ్గా అర్థం చేసుకున్నావ్. నిజమే నాకు మైండ్ లేదు' ఇదీ అతని జవాబు. బాగైంది. వెధవకు తిక్కకుదిరింది. ఇంకోసారెప్పుడూ నోరు జారడు. లేకపోతే నాతో మాట్లాడ్డం టైం వేస్టంటాడా అనుకున్నాను. ఇక అతనెప్పుడూ ఫోన్ చేసే సాహసం చేయలేదు. నేను అతనితో మాట్లాడే ఊహను మర్చిపోయాను. "తెలియని వ్యక్తితో స్నేహం చేయడమెందుకు... ఆనక గంటలు గంటలు బాధపడడమెందుకు" ఈ అమ్మాయి అనుభవాన్ని చదువుతుంటే మీకిలాగే అనిపించింది కదూ...

ఓ అబ్బాయి నా ఫోన్ ఫ్రెండ్... అంటే ఎవరికో కాల్ చేయబోతే అతని నెంబర్ కలిసింది. అలా అలా మాట్లాడుకోవడం మొదలెట్టాం అన్నమాట. అతను ఎంబిఎ స్టూడెంట్. సంవత్సరం నుంచి మాట్లాడుకుంటున్నాం. "నువ్వు వీకెండ్స్‌లో ఏంచేస్తావ్?" అన్నాడు. 'పెద్దగా ప్రోగ్రామ్స్ ఏమీ లేవులే. ఇంట్లోనే రిఫ్రెష్ అవుతాను' అన్నాను. 'నాతో ఒకసారి... సినిమాకు రా. నీకు చాలా విషయాలు తెలుస్తాయి...' అన్నాడతను. డైరెక్ట్ ప్రపోజల్! చిర్రెత్తుకొచ్చింది. 'తెలుసుకోవాల్సిన క్యూరియాసిటీ నాకు లేదు. అయినా సండే ఫ్రీగా ఉన్నంత మాత్రాన నీతో సినిమాకు రావాలని లేదే. ఎవరి అభిప్రాయాలు వారికుంటాయి. యు షుడ్ నాట్ సపోజ్ టు ఇంటర్‌ఫియర్" కటువుగా మాట్లాడాను. సినిమాలకూ, షికార్లకూ వెళ్లడమేనా స్నేహమంటే... ఇలాంటి చిక్కులన్నీ తెలియని వారితో స్నేహం చేస్తేనే వస్తాయి" అంటోంది నీలిమ.

"నాకు ఆచితూచి మాట్లాడడం అలవాటు లేదు. ఏదిపడితే అది మాట్లాడేస్తాను. మా స్నేహం చిగురిస్తున్న దశలో రాధికతో అదే చెప్పాను. రాధిక ఎవరా అనుకుంటున్నారా? ఆమె నాకు జిమ్‌లో పరిచయమైంది. మేం తరచూ కలుసుకునే వాళ్లం. నా వీక్‌నెస్ వివరంగా చెప్పాను. అయినా అర్థం చేసుకోదు. నా బ్యాడ్ లక్ ఏంటంటే... ఆమెకు షార్ట్ టెంపర్. ఏదైనా పొరబాటుగా మాట్లాడితే నెలల తరబడి నాతో మాట్లాడడమే మానేస్తుంది' అంటూ బాధపడుతున్నాడు వినోద్... 'పూర్ ఫెలో...' వినోద్ అనుభవం చదివిన తర్వాత ఇలా అని అస్పష్టంగా గొణిగారా?

✤

సినిమా కబుర్లు

చందు

రోజూ ఒంటిగంటయ్యేది





అబ్బూరి రవి మాటలందించిన తొలి రెండు చిత్రాలు 'పల్లకిలో పెళ్ళి కూతురు', 'భగీరథ' ప్రేక్షకుల్ని నిరాశపరిచాయి. కానీ మూడో చిత్రం 'బొమ్మరిల్లు'తో తానేమిటో నిరూ పించుకున్నారు. తండ్రీకొడుకుల మధ్య నడిచే సున్నితమైన ఆ కథకు అంతే సున్నితంగా భావావేశాలు జోడిస్తూ ఆయన రాసిన మాటలు హృదయాల్ని కుదిపేశాయి పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'అన్నవరం'కు మాటలు రాసే అవకాశాన్ని తన నాల్గో చిత్రానికే ఆయన అందిపుచ్చుకున్నారు. వర్ధమాన రచయిత అబ్బూరి రవి చెబుతున్న మరిన్ని ముచ్చట్లు...

స్నేహితుడు వాసు('బొమ్మరిల్లు' కో డైరెక్టర్) 'దిల్' రాజు దగ్గరకు తీసుకెళ్ళి భాస్కర్ ('బొమ్మరిల్లు' దర్శకుడు, అప్పటికింకా టైటిల్ పెట్టలేదు) సినిమాకి ఇతనైతే బాగుంటుందని చెప్పాడు. ఈ సినిమాకు తొమ్మిది నెలలు కష్టపడ్డాం. దాదాపు ప్రతిరోజూ పడుకునేటప్పటికి రాత్రి ఒంటిగంటయ్యేది. ప్రతి చిన్న ఎక్స్‌ప్రెషన్నీ ప్రత్యేక శ్రద్ధతో వర్కవుట్ చేసేవాళ్ళం. పెళ్ళిచూపుల్లో సిద్ధూ(సిద్ధార్థ)కి అమ్మాయి నచ్చిందా? లేక తండ్రి కోసం ఒప్పుకుంటున్నాడా? అన్న చిన్న ఎక్స్‌ప్రెషన్ మీద కూడా కూర్చొని నిశితంగా వర్కవుట్ చేశాం. కథానాయిక హాసిని(జెనీలియా) క్యారెక్టర్ మరీ చిన్నపిల్లలా... అలా అని పెద్దరికంగా మాట్లాడినట్లు ఉండకూడదు. తనకు నచ్చిందే చేసే పాత్ర ఆమెది. ఆమెకి నచ్చింది ఎలా ఉంటుందో చెప్పాలంటే క్యారెక్టరైజేషన్‌లో ఎక్కడా ప్రాబ్లమ్ రాకూడదు. ఆశలకు, అభిరుచికి తగ్గట్టు తన కెరీర్ మలచుకునే అంశం, జీవితాంతం తోడుండే భాగస్వామి(పెళ్ళి) విషయాల్లో తప్ప తండ్రి ఏం చెప్పినా ఓకే అనే క్యారెక్టర్ సిద్ధూది. ఈ రెండు విషయాల్లో కొడుకు బ్యాలెన్స్ చేసుకుంటూ వస్తూ, తండ్రి గౌరవాన్ని కాపాడుతూ వస్తాడు. 'మీ ఫాదర్ గురించి నాకు తెలుసండీ. ఆయనెప్పుడూ ఇంతే' అని ఆఫీస్‌లో ఓ ఉద్యోగిని అంటే 'మీరు మీ జాబ్ చూసుకోండి. ఎక్స్‌ట్రా మాట్లాడితే వేరే జాబ్ చూసుకోవాల్సి వస్తుంది' అంటాడు. బయటివాళ్ళ దగ్గర తండ్రిని అలుసు చేయడు. 'బొమ్మరిల్లు'లో తండ్రి, కొడుకు, కూతురు... ఎవరిదీ తప్పు కాదు. తప్పంతా కమ్యూనికేషన్ గ్యాప్‌ది. మనసు విప్పి మాట్లాడుకోవడానికి వాళ్ళకి అవకాశం రాలేదు. కాబట్టి ప్రతి క్యారెక్టర్ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సివచ్చింది. మోతాదుకు మించి ఎక్కువ, తక్కువ కాకుండా ప్రతి డైలాగ్ విషయంలో చాలా జాగ్రత్త తీసుకున్నాం.

అందుకే అంత టైం పట్టింది... సూపర్ హిట్టయింది

క్లైమాక్స్‌లో వచ్చే రెండు సీన్స్ కోసం ఐదు రోజులు తెగ కష్టపడ్డాం. మొత్తం మీద ఈ ఐదు రోజుల్లో ఓ 15 గంటలు నిద్రపోయివుంటాం. 'ఇది నాన్నా నేను చెప్పాలనుకుంటుంది' అని కొడుకు, 'ఓహో నీకిది కావాలా! నేనిలా ఉన్నానా!' అని ఆలోచించుకునే తండ్రి... వాళ్ళిద్దరినీ రిప్రజెంట్ చేస్తూ ఒక సీన్ కావాలి. సాధారణంగా ఇంట్లో ఇలాంటి డిస్కషన్స్ జరిగే అవకాశం చాలా తక్కువ. 'నిజం చెప్తే ఎదిరించినట్లవుతుంది. దాస్తే మోసం చేసినట్లవుతుంది. నాన్నగారికి ఎలా చెప్పాలో తెలియడం లేదమ్మా...' అని సిద్ధు తన తల్లితో అనే ఒక డైలాగ్ రాసుకున్నాం. కానీ ఆ సమయంలో మనసులోని బాధ అమ్మ ముందు వ్యక్తపరిస్తే పతాక సన్నివేశాల్లో ఆమె చెప్పే డైలాగ్స్‌కి అంత పట్టుండదన్న భావనతో రాసుకున్న డైలాగ్స్ తీసేశాం. సినిమా ఆద్యంతం జయసుధ పాత్ర మౌనంగా వెళ్తున్నా క్లైమాక్స్ వచ్చేసరికి భర్త ప్రకాష్‌రాజ్‌తో... 'పిల్లలు ఇంట్లో ఉన్నట్లే గుమ్మం దాటిన తర్వాత కూడా అలాగే ఉంటారనుకోవడం మీ పొరపాటు. గుమ్మం దాటితే వాళ్ళకి వేరే లైఫ్ ఉంటుంది' అని సిద్ధూ మనసును చెప్పకనే చెబుతుంది. ఇలా ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. అందుకే 'బొమ్మరిల్లు'కి అంత టైం పట్టింది... అంతే పేరొచ్చింది... అంత పెద్ద హిట్టయింది.

ఏడ్చేస్తూ కట్ చెప్పడం కూడా మర్చిపోయాడు

నేను ఏదన్నా సీన్ చెప్పాలంటే ఎమోషన్‌తో చెబుతా. అలా కాకుండా డైలాగ్స్ చదువుకుంటూపోతే నటీనటుల నుంచి కావాల్సిన ఎమోషన్ రాదని నా అభిప్రాయం. ఎమోషన్‌తో చెబితే సదరు ఆర్టిస్ట్ తన బాడీ లాంగ్వేజ్, మాడ్యులేషన్‌కు అనుగుణంగా ఆకళింపు చేసుకుని నటిస్తాడు. అందుకే తండ్రీకొడుకుల మధ్య వచ్చే సన్నివేశాల్ని రేపు తీస్తారనగా ఇవ్వాళ ప్రకాష్‌రాజ్‌గారింట్లో నేను, భాస్కర్, వాసు, 'దిల్' రాజు, సిద్ధార్థ, ప్రకాష్‌రాజ్ కూర్చొని గ్రూప్ డిస్కషన్ పెట్టాం. డైరెక్టర్ సీన్ చెబుతుంటే, నేను డైలాగ్స్ చదివి, వాళ్ళ దగ్గర నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, రాత్రంతా కూర్చొని డైలాగ్స్ రాశాను. ఉదయం 5.30 నిమిషాలకల్లా డైలాగ్ కాపీ ఇచ్చాను. ఎనిమిదింటికల్లా ఫస్ట్ షాట్ తీసేశారు. సాధారణంగా షూటింగ్ అంటే హడావుడిగా, గోలగోలగా ఉంటుంది. కానీ క్లైమాక్స్ సీన్ టేక్ అన్న దగ్గర నుండి పిన్ డ్రాప్ సైలెన్స్‌గా ఉంది. ఊపిరి తీస్తున్నారా! లేదా! అని అనుమానం వచ్చే విధంగా ఉంది. ఇంతలో ఒక్కసారిగా ఏడుపు వినిపించింది. ఎవరా అని చూస్తే డైరెక్టర్ ఏడుస్తున్నాడు. చాలా ఎమోషన్ అయిపోయి ఏడ్చేస్తూ కట్ చెప్పడం కూడా మర్చిపోయాడు. చివరికి 'దిల్' రాజుగారు కట్ చెప్పగానే యూనిట్ అంతా ఐదు నిమిషాలపాటు క్లాప్స్ కొట్టారు. 'చాలా బాగుందయ్యా...' అంటూ జయసుధ కళ్ళు తుడుచుకుంటున్నారు. హమ్మయ్య... అనుకున్నది సాధించాం అనుకున్నాం.

(ఇంకా వుంది)

గడులు నింపేద్దాం



జవాబు: అడ్డం-1.pear 2.jar 6.rat 7.man
నిలువు:1.pan 3.rope 4.deer 5.ten

నేనెవరిని!

సరిగ్గా సరిపోయేది ఏదో

పక్షి బొమ్మలో చుక్కల పార్టు వుందికదా. అక్కడ సరిగ్గా సరిపోయే ముక్క ఏదో కనుక్కుని చెప్పండి చూద్దాం.



జవాబు: పక్షిలో సరిపోయే పార్టు ఏదంటే...ఏదంటే... ఆంగ్ల అక్షరం 'బి' వున్న పార్టు.

ఇక్కడుంటే అక్కడుండవు

హాలో...బుజ్జాయిలూ... పక్కన ఒక సర్కిల్, ఓ బాక్స్ వున్నాయికదా. అందులో కొన్ని వస్తువులు, జీవులు, తినుబండారాలు వున్నాయి. తమాషా ఏంటంటే... కొన్ని మాత్రం అక్కడుంటే ఇక్కడుండవు. ఇక్కడుంటే అక్కడుండవు. అవేంటో కనిపెట్టి సున్నా చుట్టండే.

తేడాలు కనుక్కోండి

నేస్తాలూ... మీకు సిండ్రెల్లా కథ తెల్సుకదా. ఇక్కడ ఇద్దరున్నారు. వారు చూడ్డానికి ఒకేలా వున్నా... నాలుగు తేడాలున్నాయి. అవేంటనేది మీరే కనిపెట్టాలి మరి. తెలీకపోతే మా జవాబు చూడండే.

జవాబు:
1.స్తంబానికి అనుకుని వున్న వస్తువు 2.బకెట్ మీద వున్న గీతలు, 3.సిండ్రెల్లా చేతిలోని బట్ట 4. సిండ్రెల్లా గౌను కింది భాగంలో కట్టుకున్న గుడ్డ.

కప్ప ఊదే బూర ఏదో!



జవాబు: కప్ప ఊదే బూర రెండవది.

చూసి గీసెయ్యండే...



కవలలు ఎవరు?



జవాబు: మూడు, ఐదు

అట్టమీది కథ



ఆర్ ప్రవీణ్‌కుమార్

సైబర్ నేరాలకు చెక్

రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్ ఎపిఆన్‌లైన్‌ను గతనెలలో గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేసి రెండురోజులపాటు తమ అధీనంలో ఉంచుకున్నారు.

ఇంటర్నెట్‌లో వేలంపాటలు నిర్వహించే ఓ సైట్ మైక్రోసాఫ్ట్ పైరసీ సాఫ్ట్‌వేర్‌ను అమ్మినందుకు **2002** అక్టోబర్‌లో ఓ వ్యక్తికి ఢిల్లీ హైకోర్టు జరిమానాతోపాటు ఏడాది జైలుశిక్షనూ విధించింది.

ఫిబ్రవరి **2000** నుండి డిసెంబర్ **2002** మధ్య భారతీయ ప్రభుత్వరంగ, కార్పొరేట్ సంస్థలకు చెందిన వెబ్‌సైట్లు **780**సార్లు సైబర్‌నేరాలకు గురయ్యాయి.

దొంగిలించిన క్రెడిట్‌కార్డు నంబరు సహాయంతో సోనీ సంస్థ నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేసినందుకు ఢిల్లీ మెట్రోపాలిటన్ కోర్టు ఓ వ్యక్తికి రెండున్నర లక్షల భారీ జరిమానా విధించింది.

మొత్తమ్మీద సైబర్ నేరాలు, సైబర్ పోలీసింగ్ భారత్‌లో ఇప్పుడు పోటీపడుతున్నాయి. టెక్నాలజీలో వస్తున్న మార్పులతో కొత్త కొత్త నేరాలు జరుగుతుండగానే, అదే టెక్నాలజీని ఉపయోగించి తమ పరిధిలోనే సైబర్‌క్రైం స్టేషన్లు వాటిని అదుపు చేసేందుకూ కృషిచేస్తున్నాయి.

ఇంతకీ సైబర్ నేరాల స్వభావమేమంటే కంప్యూటర్ వాడడం తెలీని వ్యక్తి కూడా సైబర్ నేరాలకు బాధితుడు కావచ్చు. టెక్నాలజీ ఆధారిత సమాజంలో ఉంటున్నందువల్లే అది సాధ్యం. ఏవి సైబర్ నేరాలు, ఏవి కావు అన్న అవగాహన అందరికీ అవసరం. కీలకమైన ఐదు రకాల సైబర్ నేరాలివీ..

(1) అశ్లీల నిందాపూర్వక మెయిల్ పంపడం, ఇతరుల మెయిలింగ్ రహస్యాలను తెలుసుకోవడం.

(2) బ్యాంకింగ్ ఖాతాలకు సంబంధించి ఆన్‌లైన్ సమాచారంతో దుర్వినియోగం చేయడం.

(3) ఓ ప్రోగ్రామర్ తనదికాని సాఫ్ట్‌వేర్‌ను ఎవరైనా వాడితే సోర్స్‌కోడ్ ఎర్రర్ వచ్చేలా చేయడం.

(4) ఒక నెట్‌వర్క్ ఇంజనీర్ మీ సిస్టమ్ బ్యాక్‌అప్ కాపీ రూపాన్ని మార్చేయడం.

(5) కాపీరైట్‌ను ఉల్లంఘించి ఇంటర్నెట్ నుంచి ఒక ఫొటోకానీ, ఫైలును కానీ డౌన్‌లోడ్ చేయడం.

ఇటీవలికాలంలో సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం వైపరీత్యం కాదు. ఇ-బిజినెస్ మొదలుకుని ఇ-గవర్నెన్స్ వరకూ ఆర్థిక లావాదేవీలన్నీ, సైబర్ అవసరాలతో ముడిపడిఉండటంతో ఈ తరహా నేరాలకు అడ్డుకట్ట లేకపోతోంది. ఇంటర్నెట్ వినియోగంలోని బలహీనతల ఆధారంగా 'సైబర్ డ్రాగన్స్' ఎంటరవుతున్నాయి. 2000 సంవత్సరం తర్వాత ఎలక్ట్రానిక్ రంగంలోకి ప్రవేశించిన ఉగ్రవాద సంస్థలు ఇప్పుడు సున్నితమైన ఆర్థికవ్యవహారాలనే లక్ష్యాలుగా చేసుకోవడం కూడా ఆందోళన కలిగించే అంశం. ఈ సైబర్ నేరాల అదుపునకు మరింత పకడ్బందీ వ్యవస్థాగత చట్టం అవసరం. పోలీసులు, న్యాయవాదులు, చట్టసభలతో ముడిపడి ఉన్న ప్రస్తుత మన నేరనిరోధక చట్టాలు ఈ పనిని ఎంతమేరకు చేయగలుగుతున్నాయన్నది సందేహమే. మనదేశంలో ఇటీవలికాలంలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు ఇదే విషయాన్ని స్పష్టంచేస్తున్నాయి.

రక్షణకు సూత్రాలు

▼చాట్ రూముల్లో మీకు సంబంధించిన ఏ సమాచారాన్నైనా అపరిచితులకు ఇవ్వొద్దు.▼ తల్లిదండ్రులకు తెలీకుండా పిల్లలు తమ ఫొటోలను ఆన్‌లైన్‌లో ఇచ్చిపుచ్చుకోవడం కానీ, ప్రత్యక్షంగా కలుసుకోవడం కానీ చేయకూడదు.▼ సరికొత్త యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌లను, ఆపరేటింగ్ సిస్టమ్‌ను, వెబ్‌బ్రౌజర్, ఇ-మెయిల్‌ను వాడండి. ▼ మీరు రెగ్యులర్‌గా బిజినెస్ నెరిపే సైట్లను చెక్ చేసుకుంటూ ఉండండి. నమ్మకమైన సైట్లకు మాత్రమే మీ క్రెడిట్‌కార్డు సమాచారాన్ని అందించండి.▼ మీరు సందర్శించిన వెబ్‌సైట్లకు తిరిగి మీ సమాచారాన్ని పంపే కుకీస్‌ను పకడ్బందీ ప్రోగ్రామ్ ద్వారా నియంత్రించండి. మీకు తెలీకుండా మీ సిస్టమ్‌లో ఏర్పడే కుకీస్ మీకు లేని కష్టాలను కొనితేవచ్చు.▼ మీకంటూ సొంత వెబ్‌సైట్ ఉంటే, ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండండి. హోస్ట్ ఆధారిత సంగ్రహణ పద్ధతిలో మీ సర్వర్ ఉండేలా చూడండి.▼ ఫైర్‌వాల్ ఏర్పాటు చేసుకోవాలి. మీ సమాచారం బయటకు పోకుండా, బయటి అనవసర సమాచారం మీకు చేరకుండా ఇది ఉపయోగపడుతుంది.▼ మీ పబ్లిక్ సైట్‌లనుంచి వెబ్‌సర్వర్ వేరుగా పనిచేస్తుందా? లేక అంతర్గత నెట్‌వర్క్‌లో భాగంగా పనిచేస్తుందా పరిశీలించాలి.▼ మీ డేటాబేస్‌ను కాపాడుకోండి. డాటాబేస్‌నుంచే ప్రాథమిక సమాచారాన్ని మీ వెబ్‌సైట్ ఉపయోగించుకుంటుంటే, సిస్టమ్ ఫైర్‌వాల్‌లో రెండో అంతర్ముఖ మార్పులు అవసరం.▼ ప్రతీ అప్‌డేట్ తర్వాత మీ వెనకటి వెబ్‌సైట్‌కు వచ్చేయండి. ఇలా చేస్తే ఒకవేళ మీరు సమాచారమేదైనా కోల్పోయినా, మళ్లీ క్షణాల్లోనే తెలిసిపోతుంది.

దేశ సైబర్ రాజధాని బెంగుళూరు హెచ్ఎస్‌బిసిలో జరిగిన నేరం దేశంలో ఈ తరహా ఘటనల వ్యాప్తిని తెలియజేస్తుంది. బ్రిటన్‌కు చెందిన ఇద్దరు కస్టమర్ల బ్యాంక్ అకౌంట్ల నుంచి కోట్లాది రూపాయలను భారత్ నుంచే డ్రా చేశారు. ఆ అకౌంట్లకు సంబంధించిన సమాచారాన్ని ఇద్దరు నేరస్తులకు అందించడం ద్వారా నేరానికి అవకాశమిచ్చిన హెచ్ఎస్‌బిసి బ్యాంక్ ఆన్‌లైన్ కాల్‌సెంటర్ ఉద్యోగి ఒకరు సైబర్‌నేరానికి పాల్పడ్డారు. దర్యాప్తును ప్రారంభించిన బెంగుళూరు సైబర్‌క్రైమ్ పోలీసులను బిపిఓల పనితీరు, బ్యాంకింగ్ అకౌంట్ల భద్రతలో ఉన్న అనేకానేక లొసుగులు విస్మయపరిచాయి. ఆన్‌లైన్ విభాగాల్లో మన వ్యక్తిగత సమాచారం ఏమంత భద్రంగా లేదని ఈ సంఘటన నిరూపించింది. సదరు బిపిఓ సంస్థ ఉద్యోగిని విధుల్లోంచి తొలగించగా, పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. పరస్పరం సహకరించడం ద్వారా పోలీసులు, ఆన్‌లైన్ సంస్థలు విజయం సాధించాయి. అలాంటి కేసులోనే సంస్థేతర వ్యక్తులు నేరాలకు పాల్పడితే, గుర్తించడం సాధ్యమా? గుర్తించిన దోషులను పట్టుకోవడం సులభమేనా? అన్నీ చేసినా, నేరనిరూపణ ఎలా చేయగలగడం? 'సైబర్ నేరాలకు అవకాశం కల్పించిన టెక్నాలజీనే అదే నేరాలకు సైబర్ పోలీసింగ్ ద్వారా అడ్డుకట్ట వేయగలిగే అవకాశాలనూ కల్పిస్తోందని' బెంగుళూరు ఏకైక సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్ దర్యాప్తు విభాగం అధికారులు చెబుతున్నారు. హెచ్ఎస్‌బిసి కేసులో పోలీసులు విజయం సాధించడం వెనుక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 బాగా ఉపయోగపడింది. చట్టంలోని సెక్షన్ 66 కింద 'కంప్యూటర్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గత పరచడం, మార్చడం, తొలగించడం' వంటి అభియోగాలు నమోదయ్యాయి. ఈ చట్టం కింద భారత్‌లోని బిపిఓ ఉద్యోగితోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసినా, బ్రిటన్‌లో ఈ నేరానికి పాల్పడ్డ ఇద్దరిని మాత్రం ఇప్పటికీ గుర్తించలేకపోయారు.

సైబర్ నేరమంటే..

కంప్యూటర్ నేరాలన్నా, ఇంటర్నెట్ నేరాలన్నా, సైబర్ నేరాలన్నా ఒక్కటే. మొదటిసారిగా అమెరికన్ నవలారచయిత విలియం గిబ్సన్ ఈ 'సైబర్' అనే పదాన్ని వాడాడు. హ్యాకర్లు తిరుగాడే ప్రాంతం అన్న అర్థంలో గిబ్సన్ తన నవల 'న్యూరో మేన్సర్'లో 'సైబర్'ను వాడాడు. ఒక నెట్‌వర్క్ ద్వారా రెండు కంప్యూటర్లు అనుసంధానించబడి ఉంటే, ఆ రెండింటిలోనూ కనబడని, ఆ రెంటి ద్వారా ఆపరేట్ చేయబడే బదలాయింపు ప్రాంతాన్నే 'స్పేస్'గా వ్యవహరిస్తున్నారు. కనెక్షన్ ఉన్నప్పుడు ఉండి, కనెక్షన్ పోగానే మాయమయ్యే స్పేస్‌నే విర్చ్యువల్ స్పేస్ లేదా సైబర్‌స్పేస్ అంటారు. ఈ సైబర్‌స్పేస్‌లో జరిగే నేరాలే సైబర్ నేరాలు. మనిషి సంఘజీవి. పదుగురితో కలిసి జీవిస్తాడు. కాబట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించే ఏ ప్రవర్తనైనా నేరమే అవుతుంది. సైబర్ నేరాల్లోనూ అదే వరిస్తుంది. 'కంప్యూటర్ ఉపయోగించికానీ, దాన్ని టార్గెట్ చేసుకుని కానీ, లేదా ఇతర నేరాలకు దారితీసే ప్రవర్తనను సైబర్ నేరాలు' అంటారని సైబర్‌చట్టాల నిపుణుడు పవన్ దుగ్గల్ అంటున్నారు.



చెన్నై సైబర్ కేసు కూడా ఈ కోవలోదే. యాహూ ఇ-గ్రూప్‌లో అశ్లీలంతో కూడిన మెసేజ్ పంపిన ఒకరికి ఐటి చట్టం - 2000 సెక్షన్ 67 ప్రకారం కోర్టు గత సంవత్సరం శిక్ష విధించింది. ఎలక్ట్రానిక్ రూపంలో అశ్లీల సమాచారాన్నిపొందుపరిచాడన్నదే అభియోగం. ఇలాంటివి సర్వసాధారణంగా జరిగే నేరాలైనప్పటికీ, బెంగుళూరు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గమనార్హం. నేరస్తుని సకాలంలో పట్టుకుని, కోర్టు వరకూ తీసుకురాగలిగినా, ఆయనే ఆ నేరం చేశాడని నిరూపించడమే వారికి పెద్ద సమస్యగా మారింది. యాహూ వెబ్‌సైట్ నిర్వాహకులు ఆ విషయాన్ని కోర్టుకు వచ్చిచెప్పేందుకు అవకాశంలేకపోవడంతో, భారత ఎవిడెన్స్ చట్టం సెక్షన్ 65బి ప్రకారం నేరనిరూపణకు 'సైబర్ సాక్ష్యాల సంగ్రహణాకేంద్రాన్ని (సిఇఎసి) రంగంలోకి దింపింది. ఈ కేసులో పోలీసులు,



ఐటి చట్టంలోనూ అస్పష్టతలున్నాయి

భారత సమాచార సాంకేతిక చట్టం-2000లోనూ అనేక లొసుగులు, అస్పష్టతలున్నాయి. చట్టాన్ని మరింత సమర్థవంతగా చేయగలిగితేనే సైబర్ నేరాలను పూర్తిగా అరికట్టగలం. చాలా దేశాల సైబర్ చట్టాలను పరిశీలించాకే ఐటిచట్టం-2000 రూపుదిద్దుకుంది. కానీ అది టెక్నాలజీకి సంబంధించింది. రోజురోజుకు మారుతుండేది. ఇప్పుడు చూడండి. ఆ చట్టం కాస్తా ఆరేళ్ల పాతదైపోయింది. ఈ మధ్యకాలంలో ఇంటర్నెట్‌లో సమూల మార్పులొచ్చాయి. వాటికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈ చట్టంలో మార్పులు అవసరం. నాకు తెలిసి ఐటి చట్టం-2000 కేవలం ఇ-కామర్స్ వృద్ధి చేయడమే ప్రాథమిక లక్ష్యంగా ఏర్పడ్డ చట్టం. వాస్తవానికి సైబర్‌నేరాలకు సంబంధించి డజను సెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఎప్పటికప్పుడు ముంచుకొస్తున్న సైబర్ నేరాలు ఈ చట్టం పరిధిలోకి రాకుండా పోతున్నాయి. సైబర్ వేధింపులు (సైబర్ హరాస్‌మెంట్), పరువునష్టం, ఓ వ్యక్తికి తెలీకుండా అతన్ని చర్యలను వెంబడించడం (స్టాకింగ్) వంటివాటి గురించి ఈ చట్టంలో లేదు. సైబర్ నేరాలన్నింటినీ అదుపు చేయగలిగి ఉంటూనే, అది ఇండియన్ పీనల్‌కోడ్‌కు అనుబంధంగా ఉండాలి. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా దాన్ని ఎప్పటికప్పుడు రివైజ్ చేస్తూ ఉండాలి.

పవన్ దుగ్గల్, సైబర్ చట్టాల నిపుణుడు, సుప్రీంకోర్టు న్యాయవాది

మరి కొన్ని...

- ఈ సంవత్సరం మొదటి ఆరునెలల కాలంలో భారతీయ వెబ్‌సైట్లపై 1400 దాడులు జరిగాయి.
- దాడులకు గురవుతున్న ఇండియన్ వెబ్‌సైట్లు co.in మరియు gov.in శ్రేణిలోనివే కావడం గమనార్హం.
- దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలకు పాల్పడుతున్నవారిలో 45శాతం భారతీయులు కాగా, 55శాతం ఇతర దేశస్తులు. సైబర్ నేరాలకు సంబంధించి కచ్చితమైన రికార్డులేవీ ప్రభుత్వం వద్దలేవు.
- ఇటీవల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయంసింగ్‌యాదవ్ ఇంటర్నెట్ చాటర్స్‌పై ఐటిచట్టం ప్రయోగించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చాటింగ్ చేసే అబ్బాయిలు, అమ్మాయిలపై పోలీసులు విరుచుకుపడి అరెస్టులు చేయడంపై లక్నో, ఘజియాబాద్ తదితర నగరాల్లో ఆందోళనకు దారితీసింది.
- సమాచార సంగ్రహణ, ఇతర చిన్నాచితకా అంశాలు మినహా భారీ సైబర్ నేరమేదీ మనదేశంలో నేటివరకూ జరుగలేదు.
- ఐటిచట్టం-2000 ప్రకారం ప్రభుత్వం రాష్ట్రాలవారీగా ప్రత్యేక శిక్షణ పొందిన జడ్జీలతో సైబర్ రెగ్యులేషన్ అప్‌లెట్ ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలో మాత్రమే ఇంతవరకూ అవి జరిగాయి. మహారాష్ట్రలో మహిళలపై నేర నిరోధక విభాగం ఆధ్వర్యంలో సైబర్ క్రైం సెల్ అందుబాటులో ఉంది. మిగిలిన రాష్ట్రాల్లో ఏర్పాటుచేయాల్సి ఉంది.
  ఐటి రంగంలో భారత్ పురోగమిస్తున్న నేపథ్యంలో అమెరికా, బ్రిటన్ తరహాలో ఐటి-రక్షణకు ప్రత్యేక ఏజెన్సీలు, స్వచ్ఛంద వేదికలు అవసరముంది.

సైబర్ నేరాన్నే చట్టం నిర్వచించలేదు

ఐటి చట్టం-2000 చాలావాటిగురించి పైపైనే మాట్లాడుతుంది. అసలు 'సైబర్ నేరం' అనే పదాన్నే ఈ చట్టం పూర్తిగా నిర్వచించలేదు. చట్టంలోని 11వ చాప్టర్‌లో మాత్రమే సైబర్ నేరాల ప్రస్తావన ఉంది. వాటిలో సగానికిపైగా ఐపిసి పరిధిలోవే. జరిమానా, జైలుశిక్షలతో పోయేవి. కంప్యూటర్ సంబంధిత రంగాల్లో ఉన్నవారిలో అత్యధికులకు స్పామ్, హ్యాకింగ్, ఇ-మెయిల్ మోసాలు సైబర్ నేరాలన్న సంగతే తెలియకపోవడం విచారకరం. ప్రస్తుతం ఢిల్లీ, ముంబాయి, బెంగుళూరుల్లో సైబర్ నేరాల పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. వాటిని ఐటి రంగం వేళ్లూనుకుంటున్న ఇతర నగరాల్లోనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఐటి గురించి అవగాహన ఉన్న న్యాయవాదులు, న్యాయమూర్తులు ఈ చట్టం అమలుకు అవసరం. ఇందుగ్గానూ ప్రత్యేక కోర్టులుంటే మంచిది.

ప్రథమేష్ పాపట్, సైబర్ న్యాయనిపుణుడు

చట్టంతోపాటు న్యాయస్థానం కూడా నేరాల అదుపునకు పూర్తిస్థాయిలో కృషిచేయగలిగింది. భారత శిక్షాస్మృతి మరియు ఐటిచట్టం-2000 ప్రకారం నిందితుని శిక్షించడం ద్వారా ఇలాంటి నేరాలకూడా శిక్షలు తప్పవని స్పష్టంచేసినట్లయ్యింది. హెచ్‌ఎస్‌బిసి, చెన్నై కేసుల్లో ఫలితాలు భారత నేరనిరోధక, న్యాయవ్యవస్థలకు సైబర్‌నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తా ఉందని నిరూపించాయి.

నిర్లక్ష్యమే కారణం..

అత్యధికభాగం సైబర్‌నేరాలకు కీలక వ్యక్తుల్లోని నిర్లక్ష్యమే కారణమవుతోంది. సమాచారభద్రతలో నిర్లక్ష్యం, నేరం జరిగినట్లు తెలిసినా చర్యలేవీ తీసుకోలేమన్న నిస్సహాయత, ఫిర్యాదుపై వివిధ దర్యాప్తు విభాగాల అలక్ష్యం.. తదితర అంశాలే సైబర్‌నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి కారణమవుతున్నాయి. ఉదాహరణకు.. చెన్నై కేంద్రంగా పనిచేసే ఓ కంపెనీ తన మేధోసంపదను దొంగలించారంటూ ఇటీవల ఓ ఫిర్యాదు చేసింది. అయితే అందుకు సంబంధించిన కంప్యూటర్‌లోని ఆధారాలను మాత్రం ఆ కంపెనీ జాగ్రత్తపరచలేదు. ఫలితంగా ఆ కేసులో పోలీసులు ఏమీ చేయలేక పోయారు. కార్పొరేట్ కంపెనీల నుంచి సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో ఎక్కువగా ఇలాంటి స్థితే ఎదురవుతోంది. ఏవి ఆధారాలు? ఏవి కావు? అన్న అవగాహన లేకపోవడంతో నేరాలను గుర్తించడం, నేరస్తులను పట్టించుకోవడంలో కష్టాలెదురవుతున్నాయని పోలీసులు చెబుతున్నారు.

భవిష్యత్ సవాళ్లు..

ఇక ముందు 'సైబర్ ఫోరెన్సిక్' రంగంలో మనకు సవాళ్లు ఎదురుకానున్నాయన్నది నిపుణుల హెచ్చరిక. ఇటీవల సిలికాన్ వ్యాలీలో జరిగిన ఓ సంఘటన ఇదే అంశాన్ని నొక్కిచెబుతోంది. తమ సమాచారాన్ని నేరస్తులు వాడుకున్నారంటూ ఓ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై హైరానా పడ్డ సైబర్ పోలీసులు, ఆ నేరానికి సంబంధించి సంస్థ ఇచ్చిన ఆధారాలనూ సేకరించారు. అయితే అవి ఉత్తుత్తి డాక్యుమెంట్లేనని, సదరు కంపెనీ పనిగట్టుకుని దీనికి పూనుకుందని సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు తేల్చడంతో పోలీసులే అవాక్కయ్యారు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో కొనసాగుతోంది.

సమీప భవిష్యత్తులో ఓ కొత్త దృశ్యం మన కళ్లముందుకు రానుంది. అది సైబర్‌ప్రపంచంలో శాంతిభద్రతలకు సంబంధించినది. టెక్నాలజీలోని కొత్త పోకడలను ఆధారం చేసుకుని సైబర్ నేరస్తులు విజృంభిస్తుంటే, అందుకు ప్రతిగా ఫోరెన్సిక్ ఆయుధాలతో సైబర్ పోలీసులూ అదే టెక్నాలజీని అస్త్రాలుగా వాడుకుని వారిని వేటాడనున్నారు.



చికున్ గున్యా అపోహాలు-వాస్తవాలు

డాక్టర్ రాపోలు సత్యనారాయణ,
పాలకుర్తి, వరంగల్‌జిల్లా, ఫోన్ : 9440163211

గత కొన్ని నెలలుగా దక్షిణాది రాష్ట్రాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తూ శారీరకంగా, ఆర్థికంగా ఎంతోనష్టం కలిగిస్తున్న వ్యాధి చికున్ గున్యా. ఈ వ్యాధి ఎంతటి బలాఢ్యులనైనా మంచాన పడవేస్తుంది. లేవలేని కీళ్ళనొప్పులు, జ్వరంతో హఠాత్తుగా వస్తుంది. తీవ్రత తగ్గిన తరువాత మరికొన్ని వారాలు, నెలలపాటు కీళ్ళనొప్పులు వేధిస్తాయి. వయోభేదం, లింగభేదం లేకుండా చికున్ గున్యా ఎవరికైనా రావచ్చు. ఈ వ్యాధిపట్ల, దాని చికిత్సపట్ల ప్రజల్లోను, వైద్యుల్లోనూ రకరకాల అపోహాలున్నాయి. వాటిని నివృత్తి చేసి వాస్తవాలను వివరించటమే ఈ వ్యాస ఉద్దేశం.

అపోహ: చికున్ గున్యా చికెన్ వల్ల వస్తుంది.

వాస్తవం: చికున్ గున్యాకు, చికెన్‌కు సంబంధం లేదు. పద సారూప్యతవల్ల అలా అనుకొంటున్నారు. కొన్ని నెలల క్రితం బయలుదేరిన బర్డ్ ఫ్లూ భయం దీనికి అన్వయించుకొని ఉండవచ్చు. 1952 - 53లో ఆఫ్రికా ఖండంలోని టాంజానియా, మొంజాంబిక్ దేశాల సరిహద్దులో గల 'మాకోండె' పీఠభూమిలో కీళ్ళనొప్పులతో కూడిన ఈ జ్వరం మొదటిసారిగా కనిపించింది. వాళ్ళ భాషలో 'చికున్ గున్యా' అంటే 'వంగుడు జ్వరం' అని అర్థం. అదే పేరు వైద్య పరిభాషలో స్థిరపడింది. టైగర్ దోమ కాటు వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని 1955లో రాబిన్సన్, ఆమ్సడెన్ అనే శాస్త్రవేత్తలు పరిశోధించి చెప్పారు.

అపోహ: ఈ వ్యాధి ఇప్పుడే కొత్తగా వచ్చింది.

వాస్తవం: ఈ వ్యాధి గురించి తెలిసి అర్ధ శతాబ్దం పైగా అయింది. భారతదేశంలో కూడా 1963-64లో కలకత్తాలో, 1965లో మద్రాసులోనూ ఈ వ్యాధి ప్రబలి లక్షలాదిమంది బాధ పడ్డారు. చివరిసారిగా 1973లో షోలాపూర్ ప్రాంతంలో తన ప్రతాపం చూపిన చికున్ గున్యా ఇంతకాలం కనుమరుగైంది. గత సంవత్సరం హిందూ మహాసముద్రంలోని ఫ్రాన్స్ పాలిత రియూనియన్ ద్వీపం, మారిషస్, మడగాస్కర్, షెహల్స్‌లో వ్యాపించింది.

అపోహ: గున్యాలో రకాలు కూడా ఉన్నాయి.

వాస్తవం: కొందరిలో తొలి దశలో లేదా జ్వరం తగ్గిపోయే దశలో ఒంటిమీద దద్దుర్లు కనిపిస్తాయి. ఇవి కనిపిస్తే మంకీ గున్యా అని పిలుచుకుంటున్నారు జనం. గున్యాలో మంకీ గున్యా, మటన్ గున్యా, టమాట గున్యా వంటి రకాలేమీ లేవు. కొందరు ఈ దద్దుర్లను మందుల రియాక్షన్‌గానో, మీజిల్స్‌గానో కూడా అనుకుంటున్నారు.

అపోహ: గున్యా చికిత్సలో శక్తివంతమైన యాంటీ బయాటిక్స్ వాడాలి.

వాస్తవం: చికున్ గున్యా ఆర్బోవైరస్‌లలో గ్రూప్-ఎ (ఆల్ఫా)కు చెందిన వైరల్ ఇన్ఫెక్షన్. ఆ వైరస్‌ను చిక్వి అని పిస్తున్నారు. యాంటీబయాటిక్స్ కేవలం బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవటానికి మాత్రమే పనిచేస్తాయి. కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే - అంటే ఇంతకుముందున్న బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షియస్ వ్యాధులతో బాధపడుతున్నవారు, ఇమ్యూనో డెఫిషియెన్సీ గలవారు, సెకండరీ ఇన్ఫెక్షన్స్ లేదా నోసో కోమియల్ ఇన్ఫెక్షన్స్ సంక్రమించినవారికి యాంటీబయాటిక్స్ అవసరమవుతాయి. ఇవేవీ లేకున్నా శక్తివంతమైన ఆంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడుతున్నారు. ఫలితంగా యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్, సూపర్ ఇంపోజ్డ్ ఇన్ఫెక్షన్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. హెల్త్ ఎకనామిక్స్ పరంగా, ఫార్మకో ఎకనామిక్స్ పరంగా చూసినా గున్యా చికిత్సలో యాంటీ బయాటిక్స్ ఇవ్వటం సహేతుకం కాదు. మన దేశంలో వివేచనాయుత యాంటీబయాటిక్స్ వినియోగంపై శిక్షణ, పర్యవేక్షణకు వ్యవస్థాపరమైన ఏర్పాట్లు అవసరం.

అపోహ: గున్యా జర్వం గ్లూకోజ్ సెలైన్ ఇస్తేనే తగ్గుతుంది.

వాస్తవం: జ్వర తీవ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి డీ హైడ్రేషన్ ఏర్పడుతుంది. ఉపవాసం చేస్తే రక్తంలో గ్లూకోజ్ శాతం పడిపోతుంది. డీహైడ్రేషన్ ఎక్కువగా ఉన్నప్పుడు, వాంతులు ఉన్నప్పుడు సిరల ద్వారా ద్రవాలు (ఐ.వి. ఫ్లూయిడ్స్) ఎక్కిస్తే సత్వరంగా కోలుకుంటారు. అంతమాత్రంచేత ఐ.వి. ఫ్లూయిడ్స్ ఇస్తేనే నాణ్యమైన చికిత్స జరిగినట్లు పేషెంట్లు భావిస్తున్నారు. ఏ జ్వరంలోనైనా ద్రవాలు, తేలికగా జీర్ణమయ్యే పండ్లు, జావ వంటి ఆహారం ఇవ్వాలి. ఓరల్ రీహైడ్రేషన్ లవణ (ఓఆర్ఎస్) ద్రావణం ఇవ్వవచ్చు. ఇచ్చి గున్యా బాధితులకు ఉపశమనం కలిగించవచ్చు. నొప్పులు తగ్గించే స్టెరాయిడ్, నాన్ స్టెరాయిడ్ ఔషధాలను వైద్యపర్యవేక్షణలోనే వాడవలసి ఉంటుంది. కొందరు గున్యా వ్యాధిగ్రస్తులలో రక్తాన్ని గడ్డకట్టించే ప్లేట్‌లెట్స్ (ఫలకికలు)తగ్గిపోయి 'అక్యూట్ త్రాంబోసైట్ పెనియా'కు దారితీస్తుంది. ఒకటి రెండు యూనిట్ల ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సి వస్తుంది. అటువంటి సందర్భాల్లో నొప్పులు తగ్గించే ఔషధాలు ప్రమాదకరంగా పరిణమిస్తాయి.

అపోహ : మలేరియా మందు గున్యాకా?

వాస్తవం: క్లోరోక్విన్ అనగానే మలేరియా మందు అనుకుంటారు. క్లోరోక్విన్‌కు సామాన్యులకు తెలియని చాలా ప్రయోజనాలున్నాయి. చికున్‌గున్యా జ్వరం తగ్గిన తర్వాత చాలాకాలం బాధించే కీళ్లనొప్పులకు(post viral polyarthralgia) నెలరోజులపాటు క్లోరోక్విన్ ఇవ్వాలని సూచించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ. క్లోరోక్విన్ ఫాస్ఫేట్ 250మి.గ్రా ఇవ్వవచ్చు. గున్యా కీళ్లనొప్పులకు క్లోరోక్విన్ బాగా పనిచేస్తుందని ఫ్రాన్స్ శాస్త్రవేత్త సవేరినో గుర్తించాడు. దక్షిణాఫ్రికా వైద్యనిపుణుల పరిశోధన, మలయా విశ్వవిద్యాలయ అధ్యయనం, ఫ్రెంచ్ ఏజెన్సీ ఆఫ్ హెల్త్ అండ్ మెడిసిన్ సేఫ్టీ పరిశోధన పత్రం తేల్చి చెప్పిన విషయమూ ఇదే. క్లోరోక్విన్ ఇమ్యూనో మాడ్యులేటర్‌గా బ్రాడ్‌స్పెక్ట్రమ్ యాంటీ వైరల్‌గా పనిచేస్తుంది.

అపోహ : చికున్ గున్యా అంటువ్యాధి

వాస్తవం: చికున్ గున్యా అంటువ్యాధి (contagious disease) కాదు. ఇది దోమకాటువల్ల వస్తుందని స్పష్టంగా తెలిసింది. కనుక దోమలను నిర్మూలిస్తే వ్యాధిని నివారించవచ్చు. ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికబుల్ డిసీజెస్, పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజి, మధురైలోని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ మెడికల్ ఎంటమాలజి, చెన్నైలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజి, ప్రపంచ ఆరోగ్య సంస్థలు దోమల నిర్మూలనపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించాయి. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీకి చెందిన శాస్త్రవేత్తలు శైలేంద్ర సక్సేనా, శ్రీమతి ఈరా భట్నాగర్‌లతో కూడిన బృందం చిక్విపై అధ్యయనం చేస్తోంది. ఈ వైరస్ జన్యు చిత్రపటం (జీన్ సీక్వెన్సింగ్) రూపొందించే ప్రాజెక్టు చేపట్టనున్నారు. వారి పరిశోధన మరిన్ని వివరాలను వెలికి తేవచ్చు.

అపోహ : ఈ వ్యాధి రాకుండా హోమియోపతి మందులు వ్యాక్సిన్ వలె పనిచేస్తాయి.

వాస్తవం: ఇప్పటి వరకు ఏ మందూ చికున్ గున్యాకు వ్యాక్సిన్‌గా పనిచేస్తుందని శాస్త్రీయంగా రుజువుకాలేదు. బహుశా అవి కొంతమేరకు వ్యాధినిరోధక శక్తిని కలిగిస్తాయేమో! ఫ్రాన్సులో వ్యాక్సిన్ కనుగొనటానికి పరిశోధనలు జరుగుతున్నాయి. అవి సఫలీకృతమైతే వ్యాక్సిన్ అందుబాటులోకి రాగలదు. ఏది ఏమైనా దోమల నిర్మూలనే చికున్ గున్యాకు సరియైన వ్యాక్సిన్.

కథ

కృష్ణ

భయం భయం

మాదో పల్లెటూరు. అలాగని కథల్లో వర్ణించే అంతటి అందమైన ఊరుకాదు. ఇతర పంటలూ వున్నప్పటికీ పొగాకు ప్రధాన జీవనాధారం. ఊళ్లో డాబాలే ఎక్కువగా ఉన్నా పట్టణాల్లో కనిపించేలా అందంగా తీర్చిదిద్దినట్లుండవు. ఇక్కడ సంపన్నులంటూ ఎవరూ లేరు. మధ్యతరగతి కష్టజీవులే అందరూ. ఎంత నాగరికత తెలిసినా మనసుల్లో కల్మషం లేదు.

మా ఊరును స్మరించుకుంటే చాలు నాకు మొదటగా గుర్తుకొచ్చేది చంద్రం. నా ఈడువాడే. వాళ్ళ అమ్మానాన్నలకున్న ఆరుగురు సంతానంలో ఆఖరివాడు. నలుగురుక్కలు, ఒక అన్న. చంద్రం పుట్టేనాటికే అతని పెద్దక్కకు పెళ్లైంది. ఆ ఇంట్లో ఎవరూ చదువుకోలేదు. అందుకే చంద్రాన్ని బడికి పంపారు. అయినా చదువు అబ్బలేదు. అతనికి పదేళ్ల వయసులో తండ్రి చనిపోయాడు. కుటుంబపోషణ భారం తల్లిపై పడింది. తండ్రి మరణంతో చంద్రం చదువుకూ ఫుల్‌స్టాప్ పడింది. అన్నతో కలిసి పొలం పనుల్లో పడ్డాడు. కొద్ది సంవత్సరాలకు మిగిలిన అక్కలకు, అన్నలకు పెళ్లిళ్లయ్యాయి. చంద్రం సోదరుడిది దుడుకు స్వభావం. చంద్రం మాత్రం చాలా నెమ్మదస్తుడు. తన పనేదో తాను చేసుకుపోవడం అన్న, అక్కల పిల్లలతో కాలక్షేపం చేయడం అతనికి అలవాటు. దగ్గరివాళ్లు మినహా తనకు తానుగా ఇతరులను పలకరించడు. వారు పిలిస్తే పలుకుతాడు. ఎవరైనా ఎగతాళిగా ఏదన్నా అన్నా నవ్వుతో సరిపెట్టేసి తన దారిన తాను పోతాడు.

***

తల్లిచాటు బిడ్డయిన చంద్రానికి రెండేళ్ల క్రితం పెళ్లైంది. ఆమెకు భర్త మరీ అంత మెతగ్గా వుండటం నచ్చలేదు. ఆ పెళ్లి కాస్తా మూణ్ణాళ్ల ముచ్చటైంది. ఆ అమ్మాయితో వేగలేక పుట్టింటికి పంపేశారు. రెండేళ్లాగి చంద్రానికి మళ్లీ పెళ్లి చేయాలనుకున్నారు పెద్దలు.

చంద్రం తన పనుల్లో తాను పడ్డాడు. ఇంతలో ఊళ్ళో ఓ సంఘటన జరిగింది. అందరికీ తలలో నాలుకలా ఉండే శంకరం జబ్బుచేసి మంచం పట్టాడు. రెండు నెలలు గడిచేసరికి మనిషి చిక్కి సగమైపోయాడు. ఎముకులగూడు బయటపడింది. చివరికి చనిపోయాడు.

అందరూ అతన్ని చూసొచ్చారు. అందరితోపాటు చంద్రం కూడా అక్కడికెళ్లొచ్చాడు. కొన్నాళ్ళు గడిచిందో లేదో మరో అనర్థం జరిగింది. చంద్రానికి దగ్గరి బంధువైన మరో ఉమాకాంత్‌ని కూడా 'బూచి' కాటేసింది. కొద్ది రోజులకు అతనూ చనిపోయాడు.

చిన్నవయసులో అర్థాంతరంగా తనువులు చాలించిన ఈ రెండు కేసులూ చంద్రాన్ని కలచివేశాయి. ఎప్పుడు చూసినా బిత్తరచూపులు చూస్తూ భయంగా వుండేవాడు. ఎవరైనా కాస్త అస్వస్థతగా వున్నారంటే చాలు భరించలేకపోయేవాడు. అది కేవలం జ్వరమని చెప్పినా సరే "మళ్ళీ కోలుకుంటాడా? లేచి తిరుగుతాడా? ఇక కాటికేనా ప్రయాణం?" లాంటి ప్రశ్నలేసేవాడు.

మొత్తానికి చంద్రం బాగా అనారోగ్యానికి గురయ్యాడు. దాదాపు పదిహేను రోజులపాటు జ్వరం. దాంతో మనిషి బక్కచిక్కిపోయాడు. ఒకరోజు వీధిలో నడుస్తుండగా చలపతి పలుకరించారు.

"మనిషివి తగ్గావు, కొంపతీసి నీక్కూడా ఎయిడ్స్ సోకలేదుకదా" అంటూ అనుమానాన్ని వ్యక్తపరిచాడు.

ముందే ఎన్నో భయాలతో వున్న చంద్రంలో ఆ మాట ప్రకంపనాలు రేపింది. తనకు ఎయిడ్స్ ఉందేమోనన్న అనుమానం బీజం మొలకెత్తింది. అది కాస్తా వటవృక్షమైంది.

అవును అదే నిజం. తనకు ఎయిడ్స్ సోకే వుంటుంది. లేకపోతే ఎందుకింత నీరసపడిపోయాడు? కానీ ఎలా? ఎయిడ్స్ వచ్చే అవకాశాలగురించి పేపర్లో చదివాడు, టీవీలో విన్నాడు. లైంగిక సంపర్కం, రక్త మార్పిడివల్ల వస్తుందట. తాను కమలను తప్ప మరెవర్నీ తాకనైనా తాకలేదు. ఒకవేళ కమలకు మరెవర్తోనో సంబంధం వుంటే... ఆ ఆలోచనే అసహ్యంగా అనిపించింది. కమలకు కొంచెం నోటిగద్దరితనమే తప్ప అలాంటిది కాదు. ఆ రకంగా ఆలోచిస్తే తనకే పాపం చుట్టుకుంటుంది. మరయితే రక్తమార్పిడివల్ల అయ్యుంటుందా? అవును, కచ్చితంగా అంతే.

అక్కడితో ఒకరకమైన శూన్యం ఆవరించింది చంద్రాన్ని. పెరట్లో వాల్చివున్న నులకమంచం మీద నీరసంగా, నిస్సత్తువగా వాలిపోయాడు. ఆకాశంకేసి చూస్తూ కళ్ళు మూసుకున్నాడు.

కొంతసేపటికి తల్లి అటుగా వచ్చి "ఏరా చంద్రం, ఎంత పిలిచినా పలకవేం... అన్నం తిందుగాని రా" అంది.

"కొద్దిరోజుల్లో పోయేవాడికి తిండెందుకమ్మా?" అన్నాడు విరక్తిగా.

"ఏంటా పిచ్చిమాటలు? పెళ్ళాం నిన్నొదిలేసిపోయినంతలో చచ్చిపోవాలా? మగాడివి, నీకేంటిరా... రేపీపాటికి నీ పెళ్ళి చేయగలను... కానీ ఆ విడాకులేవో మంజూరు కాకుండా వేలెత్తి చూపించుకోవడం, చిక్కుల్లో పడటం ఎందుకని వూరుకున్నాను. నేనలా ఎందుకు చేశానా అని రేపదే పశ్చాత్తాపంతో కుళ్ళికుళ్ళి ఏడుస్తుంది, చూస్తుండు" అంది ఆవిడ పక్కనే వచ్చి కూర్చుని.

"అది కాదమ్మా, నేన్నిజంగానే చచ్చిపోతాను"

"అలా మాట్లాడకురా, నే తట్టుకోలేను"

"నిన్ను బాధపెట్టాలని కాదమ్మా... నాకు ఎయిడ్స్..."

"నువ్విలా మాట్లాడావంటే నేనే నూతిలోనో దూకుతాను జాగ్రత్త"

చంద్రం ఇంకేం మాట్లాడలేదు. తల్లి బలవంతంమీద కొద్దిగా తినొచ్చి మళ్ళీ పడుకున్నాడు.

దానితో క్రమంగా అతని మానసికస్థితిలో మార్పులు ప్రారంభమయ్యాయి. ఎప్పుడూ మౌనంగా ఉండేవాడు. ఒంటరిగా కూర్చొని ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండేవాడు. కొన్నాళ్ల తర్వాత మరింత ఉద్వేగం చోటుచేసుకుంది. ఉన్నట్టుండి అదిరిపడేవాడు. మునగదీసుకొని పడుకునేవాడు. వణికిపోయేవాడు. ఎవరైనా పిలిచినా పలికేవాడు కాదు. చిన్న పిల్లాడిలా ఏడ్చేవాడు. కొద్దిసేపటికి మళ్లీ మామూలు మనిషయ్యేవాడు. అతనిలా తయారవడంతో కుటుంబసభ్యుల్లో ఆందోళన ప్రారంభమైంది. బయటివాళ్ళు కూడా 'ఇదేంటి ఇంత మెత్తటిమనిషి ఇలా అయ్యాడు?' అనుకుని జాలిపడసాగారు.

గ్రామస్తులు కొందరు అతనికి దెయ్యం పట్టిందన్నారు. వాళ్ళ సలహా మేరకు చంద్రాన్ని పక్క ఊళ్ళో వున్న పోలేరమ్మ గుడికి తీసుకెళ్లారు. అక్కడ రెండురోజులుంచి పూజలు చేయించారు. యంత్రం వేయించారు. అయినా అతని పరిస్థితిలో మార్పు రాలేదు. దాంతో మానసిక వైద్యుని దగ్గరకు తీసుకెళ్లారు. కౌన్సిలింగ్ ఇప్పించారు. డాక్టర్‌తో కూడా అదే చెప్పాడు. డాక్టర్ సూచన మేరకు టెస్టులు చేయించారు. వాటిలో ఎయిడ్స్ లేదని నిర్ధారణ అయింది. ఆ విషయాన్ని డాక్టర్ చంద్రంతో చెప్పాడు. ఎంతమాత్రం భయపడాల్సిన అవసరం లేదంటూ కౌన్సిలింగ్ నిర్వహించాడు. మందులు రాసిచ్చి వాటిని ఎలా వాడాలో చంద్రం తండ్రికి చెప్పాడు.

ఎయిడ్స్‌లేదని డాక్టర్ నిర్ధారించినా చంద్రానికి నమ్మకం కుదరలేదు. ఇంటికొచ్చిన తర్వాత నాలుగైదురోజులు బాగానే ఉన్నాడు. దాంతో అతనికి బాగవుతుందని కుటుంబసభ్యులు భావించారు. కానీ కథ మళ్లీ మొదటికొచ్చింది. అంతేకాదు ఈసారి ఏడుస్తూ తలను గోడకేసి కొట్టుకోవడం ప్రారంభించాడు. దాంతో రెండు మూడురోజులు ఆస్పత్రిలో ఉంచారు. మళ్లీ ఇంటికి తీసుకొచ్చారు.

వారం రోజులు మామూలుగానే గడిచాయి. ఏడుపు మొదలైంది. అన్నం తినడం కూడా తగ్గించాడు. దాంతో మళ్ళీ ఆసుపత్రికి తీసికెళ్ళి నాలుగురోజులు అక్కడే ఉంచారు. లాభం లేకపోగా మరో పేరున్న వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. అతనూ చంద్రానికి కౌన్సిలింగ్ నిర్వహించాడు.

అదే ఊళ్ళో ఉండే పెద్దక్కతో చంద్రానికి చనువెక్కువ. రోజూ సాయంత్రం కాసేపు ఆమె వద్దకెళ్లి కూర్చునేవాడు. ఆరోగ్యం బాగాలేనప్పటికీ రోజూ సాయంత్రం వాళ్ళింటికి వెళుతూనే ఉండేవాడు. అతని ఆరోగ్యం బాగాలేనప్పటి నుండి ఇంటికొచ్చినప్పుడు ఏదో ఒకటి తెచ్చి పెడుతుండేది. అది తిని అక్కడే కాలక్షేపం చేసేవాడు.

ఆమెతో మాట్లాడుతూనే వున్నట్టుండి గోడపైనున్న ఫొటోలకేసి వింతగా చూస్తుండేవాడు. 'ఎందుకయ్యా, అలా చూస్తున్నా'వని ఆవిడ అడిగితే 'వాళ్లు పిలుస్తున్నా'రని చెప్పేవాడు.

ఆవిడ ఆశ్చర్యంగా వాళ్లెవరంటే చనిపోయిన తాతలపేర్లు చెప్పసాగాడు. "వాళ్ళంతా నన్ను త్వరగా వచ్చేయమంటున్నారు. రాత్రులు నిద్రకూడా పోనివ్వడం లేదు" అని అక్కయ్య ఒళ్లో తలపెట్టి వెక్కివెక్కి ఏడ్వసాగాడు. నెమ్మదిగా చంద్రానికి నిద్ర కరువైంది. ఆ వ్యాపకంనుంచి మళ్ళిద్దామని కాసేపు టీవీ చూడమంటే "అమ్మో తెరపై వాళ్ల బొమ్మలే కనిపిస్తున్నాయ"ంటూ వణికిపోసాగాడు. తనను వాళ్లు ఎక్కువ కాలం బతకనివ్వరంటూ ఏడవసాగాడు.

ఒకరోజు వాళ్ళక్కా వాళ్ళింట్లో పడుకొని నిద్రపోయాడు. కొద్దిసేపటి తర్వాత నిద్రలేచాడు. "బాగా నిద్రపట్టిందా?" అనడిగింది.

"నీకెలా కనిపిస్తున్నాను? నేనిప్పుడు తాను బతికిలేనుగా. చనిపోయి చాలారోజులైంది" అన్నాడు.

ఆవిడ "అలా అనకూడదు నాన్నా" అంటూ బుజ్జగించింది.

చంద్రంలో మార్పు లేకపోగా పరిస్థితి విషమిస్తుండటంతో ఇంకో మానసిక వైద్యుని దగ్గరకు తీసుకెళ్లాలనుకున్నారు. అపాయింట్‌మెంట్ కూడా తీసుకున్నారు. మర్నాడు సాయంత్రం ఆస్పత్రికి వెళ్ళాల్సి వుండగా ఆరోజు మధ్యాహ్నం రోడ్డుమీద వేగంగా వెళుతున్నాడు. అది గమనించిన చంద్రం బావ "ఎక్కడికెళుతున్నావ్" అనడిగాడు.

"వాగుకు వెళుతున్నాను" అని ఒక్కసారిగా పరుగందుకున్నాడు.

వాళ్ల బావ వెంబడించాడు. అయితే కొంత దూరం వెళ్లిన తర్వాత చంద్రమే ఆగిపోయాడు. వాళ్ల బావను వాటేసుకొని పెద్దగా ఏడ్చాడు. ఎప్పుడూ పగటిపూట మాత్రమే వెళ్ళే చంద్రం ఆరోజు రాత్రివేళ కూడా తన సోదరి ఇంటికెళ్లాడు. ఊరికెళ్లిన బావ అర్ధరాత్రి రావడంతో తమ ఇంటికెళ్లేందుకు సిద్ధమయ్యాడు. అక్కడే పడుకోమని బావ సూచించడంతో కొద్దిసేపు పడుకున్నాడు. ఆ తర్వాత ఇంటికెళ్లి అన్న పక్కనే పడుకున్నాడు.

అర్ధరాత్రి రెండు గంటల సమయంలో చంద్రం అన్నకు మెలకువ వచ్చింది. పక్కలో చూస్తే తమ్ముడు కనిపించలేదు. భయకంపితుడయ్యాడు. చుట్టుపక్కలంతా వెతికాడు. ఎక్కడా చంద్రం కనిపించలేదు. తమ ఇంటికి దగ్గరలో ఉండే బంధువులను లేపాడు. వారంతా కలసి పొలాల్లో కూడా కనిపించకపోయేసరికి పొరుగూళ్లకు మనుషులను పంపారు.

ఉదయం 7.30 గంటల సమయం. ఊరి చివరున్న ఓ బావిలో పాదాల అడుగుల గుర్తులు కనిపించాయి. వెంటనే పెద్ద వెదురుబొంగును బావిలోకి పోనిచ్చి చూశారు. మొత్తగా ఏదో తగిలింది. అది చంద్రమేనని బంధువులకు అనుమానం కలిగి ముగ్గురు వ్యక్తులు లోపలకు దిగారు. వాళ్లు ఊహించినట్టే చంద్రం విగతజీవుడై కనిపించాడు.

అతని మృతదేహాన్ని చేతులపై వేసుకొని ఊళ్లోకి తీసుకొచ్చారు. ఆ దృశ్యం చూసి కన్నీరు పెట్టని గ్రామస్తుడు లేడు. చెట్టంత కొడుకు అలా అవ్వడం చూసిన తల్లి గుండెలవిసేలా ఏడ్చింది. చంద్రాన్ని బలిగొన్న 'భయం' అనే భూతాన్ని తిట్టుకొంటూ ఇంకా ఏడుస్తూనేవుంది. తనకొంగు పట్టుకు తిరిగిన బంగారు కొండ మిగిల్చిన తీపి జ్ఞాపకాలను తలచుకొంటూ రోదిస్తూనే వుంది.

✤

దిగులు

సింహాద్రి తనకెదురైన అన్నవరంతో "ఏంటోయ్, ఆ ఏడుపుఫేసు? ఎవరో పోయినట్టు?" అన్నాడు.

"పోలేదు, వచ్చారు... మా అత్తామామా" చెప్పాడు అన్నవరం దిగులుగా.

శ్రీకృష్ణ వరప్రసాద్

హ్యాండ్ రైటింగ్

టీచర్: హోంవర్క్ నువ్వే చేశానంటున్నావ్.. అబద్ధం.. హ్యాండ్ రైటింగ్ చూస్తే మీ అమ్మగారిదిలా వుంది?!

స్టూడెంట్: మీరు కనిపెట్టింది నిజమేం కాదు టీచర్. మా అమ్మగారి రైటింగ్ కూడా బాగోదు, ఇది రాసింది మా నాన్నగారు.

టీ బ్రేక్

ఎం.వి.ఎస్. శర్మ

జబ్బు

మానసిక వైద్యుడి దగ్గరికి వచ్చాడు అప్పారావు ఆందోళనగా.

"డాక్టర్! డాక్టర్! నాకోపెద్ద సమస్య వచ్చిపడింది. నేనెప్పుడు మంచం మీద పడుకున్నా మంచంకింద ఎవరో ఉన్నట్టనిపిస్తోంది. మంచం కింద దూరితే మంచంపైన ఎవరో ఉన్నట్టనిపిస్తోంది. కానీ మా ఇంట్లో ఉన్నది నేనొక్కణ్ణే. నాకెంతో గాభరాగా ఉంది సార్" అన్నాడు.

"ఏం ఫర్వాలేదు. నే నయం చేస్తాగా. ముందెళ్ళి కన్సల్టేషన్ ఫీజు అయిదొందలు కట్టిరా" అన్నాడు డాక్టర్. అప్పారావు మరి తిరిగిరాలేదు. మూడురోజుల తర్వాత రోడ్డుమీద కనపడితే "ఏమోయ్! ఆరోజు మళ్లీ కనపడలేదు?" అనడిగాడు అప్పారావును డాక్టరు.

"నా జబ్బు నయమైపోయిందిసార్! ఏభై రూపాయలతో" అన్నాడు అప్పారావు.

"అదెలా?" అడిగాడు ఆశ్చర్యంగా డాక్టర్.

"మా వీధిలో ఉండే వడ్రంగి ఏభైరూపాయలు తీసుకుని నా మంచం నాలుగు కాళ్లూ పూర్తిగా కోసిపారేశాడు. గొడవ వదిలిపోయింది" అన్నాడు అప్పారావు ఆనందంగా.



శుభవార్త

ఓ ముసలాయన డాక్టర్ దగ్గరికొచ్చాడు. అన్ని పరీక్షలూ చేశాక డాక్టర్ ఆ ముసలాయనతో "మీకో దుర్వార్త, ఓ శుభవార్త చెప్పాలి. ఏది ముందు చెప్పమంటారు?" అనడిగాడు. ముసలాయన కాస్త ఆలోచించి దుర్వార్తే ముందు చెప్పండి అన్నాడు.

"అయితే వినండి! మీకు కేన్సర్. బాగా ముదిరిపోయింది. మహా బతికితే రెండేళ్లకన్నా బతకరు" అని చెప్పాడు డాక్టర్.

ముసలాయన విచారంగా నిట్టూర్చి "ఆ మంచివార్తేదో చెప్పండి" అనడిగాడు.

"మీకు అల్జిమెర్ వ్యాధికూడా ఉంది" అన్నాడు డాక్టర్.

"అది మంచి వార్తెలా అవుతుంది?" అని విసుక్కున్నాడు ముసలాయన.

"ఎందుకంటే ఆ వ్యాధి వలన మీరు ఇప్పుడు విన్న దుర్వార్తను రెండు నెలల తర్వాత మర్చిపోతారు గనుక" అని తాపీగా చెప్పాడా డాక్టర్.

బొమ్మ ఎవరిది?

లక్కీ డ్రాలో కుటుంబరావుకు ఓ ఆటబొమ్మ బహుమతిగా వచ్చింది. దానిని తన ముగ్గురి సంతానంలో ఎవరికివ్వాలో తేల్చుకోలేకపోయాడు. ఆ ముగ్గుర్నీ పిలిచి అడిగాడు. "అందరికంటే బుద్ధిగా ఉండేవాడిదే ఈ బొమ్మ. అమ్మ మాటకెదురు చెప్పక, ఆవిడ చెప్పిన పనల్లా వెంటవెంటనే ఎవరు చేస్తారు మీలో?"

పిల్లలు ముగ్గురూ కూడబలుక్కున్నట్టు "అయితే ఈ బొమ్మ మీదే డాడీ" అనేసి ఆడుకోవడానికి పరిగెత్తారు.

నాకు మాత్రం ఏం తెలుసు?

పార్కులో బెంచిమీద పడుకుని నిద్దరోతున్న ఓ పెద్దమనిషి గబుక్కున లేచాడు. ఏడవడం మొదలెట్టాడు.

"ఏమైంది?" అని చుట్టూ చేరిన జనాలడిగారు.

అతగాడు చెప్పాడిలా. "నాకో అందమైన, అనుకూలవతి అయిన భార్య ఉంది. మేమిద్దరం చాలా సంతోషంగా ఉంటున్నాం. ప్రతిరోజూ ఉదయాన్నే చక్కగా టిఫిన్ అందిస్తుంది. మధ్యాహ్నం రుచిగా వండి, దగ్గరుండి వడ్డిస్తుంది. సాయంత్రం అయ్యేసరికి చక్కగా తయారై, తలనిండా పూలు పెట్టుకుని నా కోసం గుమ్మంలోనే ఎదురుచూస్తుంది. నన్ను నవ్వుతూ పలకరిస్తుంది. వేడివేడి టిఫిన్ ఇస్తుంది" అన్నాడు

"మరి రాత్రో?" అనడిగాడు ఉండబట్టలేని కుర్రాడు.

"రాత్రి ఏం చేస్తుందో నాకు మాత్రం ఏం తెలుసు? మీరంతా చుట్టూ చేరి ఆ కలకాస్తా చెడగొట్టేశారు కదా" అని మళ్లీ ఏడుపుమొదలెట్టాడతడు.

కరెంటు కనెక్షన్

వాక్యూమ్ క్లీనర్‌లను అమ్మే సేల్స్‌మాన్ ఉత్సాహంగా ఒక కొత్త ఇంట్లో జొరబడ్డాడు. ఆ క్లీనర్ ఎలా పనిచేస్తుందో వివరించసాగాడు.

ఇంటామె వారిస్తున్నా వినలేదు. రెచ్చిపోతున్నాడు. "నేను చెప్తోంటే మీకు నమ్మకం కలగడం లేదు కద మేడమ్! ఇదిగో చూడండి, వస్తూ వస్తూ ఈ చెత్తను కవర్లో వేసుకుని తెచ్చాను. నీటినిక్కడ అంటే మీ హాలులో పారబోస్తున్నాను. ఇక చూడండి మా క్లీనర్ ఈ చెత్తనెలా శుభ్రం చేస్తుందో" అన్నాడతను.

"ఒకవేళ శుభ్రం కాకపోతే?" అని రెట్టించిందామె.

"కాకపోతే నా షర్టు విప్పి దానితో మీ హాలు తుడుస్తా" అన్నాడతను.

"మరి మీ దగ్గరింకో స్పేరు షర్టుందా?" అనడిగిందామె.

"ఎందుకూ? అసలా అవసరం రాదుగా" అన్నాడు సేల్స్‌మాన్.

"కానీ, మా ఇంటికి ఇంకా కరెంటు కనెక్షన్ రాలేదు గదా" అందామె తాపీగా.



నువ్వే చాలు

వెన్నెల సోనల సౌందర్యమా
కోటి తారల ప్రకాశమా
నిను దాచుకొందు నా కంటిలో
నా మనసు తెరిచిచూడు నీకోసమె ఈ ప్రాణం
నీ చూపుల జల్లులు వెదజల్లు పూల పరిమళం
నీ నవ్వుల హరివిల్లు అదో అపూరూప అందం
కనపడని ఆ దేవుణ్ణి నే కొలవను
కనిపించే నువ్వే నా దేవతవు
నా జీవితంలో తొలి వెలుగువు నువ్వు
నా చెంత చేరితే చాలీ జన్మ ధన్యం

- ఎం.ఎం. అబ్బాలోము

చేతల మనిషి

స్నేహితుడు: ఈ అర్ధరాత్రి నీతోబాటు నేను భోజనానికొస్తే మీ ఆవిడ విసుక్కుంటుందేమో!

గృహస్తు: ఆవిడ మాటల మనిషి కాదు, చేతల మనిషి. వెళ్ళగానే నాకు వడ్డించేవాటిలో నువ్వొ రెండు తిందువుగాని. తర్వాత తృప్తిగానే భోంచేయొచ్చులే.

శ్రీకృష్ణ వరప్రసాద్

వెరీ సింపుల్

"మా ఆయన్ని ఏడ్పించాలంటే నేనిష్టమొచ్చినట్లు షాపింగ్ చేస్తాను. మరి నువ్వో? అడిగింది శమంతకమణి.

"నా హజ్‌బెండ్‌ని ఏడ్పించడానికి బైటకు అడుగుపెట్టాల్సినంత రిస్కేం తీసుకోనవసరంలేదోయ్. వెరీ సింపుల్. ఇంట్లో వుండే అతని పని పడతాను" ధీమాగా బదులిచ్చింది చూడామణి.

తెలుసా?!

కిట్టూ: నా పెళ్ళికి ముహూర్తం పేట్టేశారు. ఇహ సిగరెట్లు మానేసి నా భార్య ముందు జెంటిల్మన్‌లా కనపడాలి.

గిరి: నువ్వెంత అమాయకుడివి మిత్రమా?! పెళ్ళయ్యాక ఆమె ఎలాగూ సిగరెట్లు తాగొద్దంటుంది. అప్పుడు మానేశావనుకో తన మాట విన్నాడనే ప్రేమతో నిన్ను మరీ ముద్దుమురిపాల్లో ముంచేస్తుంది... తెలుసా?!

కొవ్వొత్తి ఆరిపోతుంది....

ముగ్గురు స్నేహితులు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో కరెంటు పోయింది. కొవ్వొత్తి వెలిగించి మళ్ళీ మొదలెట్టారు వారు పిచ్చాపాటీ. కాసేపటి తర్వాత వారిలో ఒకడు
'అరే బాగా ఉక్కపోతగా ఉందిరా, ఫ్యాన్ వెయ్యండ్రా' అన్నాడు.
మరొకడు కలగజేసుకుని 'అరే! వద్దురా కొవ్వొత్తి ఆరిపోతుంది' అన్నాడు.

- టిరెడ్డి నగేష్

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

మాది పెద్దలు కుదిర్చిన వివాహం. పెళ్ళయి ఆరు నెలలయింది. నేను ఈ ఆరు నెలల్లో చాలాకాలం మా పుట్టింటిలో వుండిపోవటంతో అతనికి నాపై కోపం వచ్చింది. వాళ్ళింట్లోవారితో నేను కలిసిపోవటం లేదని, అందుకే ఇలా పుట్టింటిలో ఎక్కువసేపు వుండిపోతున్నానని ఆయన బాధపడిపోతున్నాడు. తనని ఒంటరిగా వదిలి ఇలా పుట్టింటిలో వుండిపోవటంతో ఆయనకు చాలా కోపంగా వుందిట. నేను ఎందుకు ఇలా చేస్తున్నానో, ఆయనను ఎందుకు బాధపెడుతున్నానో నాకు తెలియటం లేదు. నేనేంచేయాలే కాస్త చెప్పండి.

– జ్యోతి, దుగ్గిరాల.

మీ పెళ్ళయి ఆరు నెలలే అయిందంటున్నారు. మరి అత్తవారింటిలో ఎందుకు ఉండటం లేదు? మీ ఆయన, అత్తగారు, అత్తగారింటిలో వాళ్ళతో మీకేమైనా ఇబ్బందిగా వుందా? ఏ ఇబ్బందీ లేనప్పుడు, మీరు పుట్టింటిలో ఎందుకుంటున్నట్లు? ఈ విషయాన్ని మీ పుట్టింటిలో వాళ్ళు ఎవరూ అడగలేదా? మీకు ఎంత తోచకపోయినా ఏదో నెలకు ఒకటి రెండురోజులు తప్ప పెళ్ళయిన తర్వాత ఎక్కువకాలం పుట్టింటిలో వుంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఇక మీ వారికి మీరు పుట్టింటికి రావటానికి గల కారణాలను చెప్పండి. ఒకవేళ ఏమైనా పుట్టింటినుంచీ తేవడం వంటివి వున్నట్లయితే వాటిని ఇకపై ఆయన చేతనే తెప్పించుకోండి. ఆయనకు సమయం ఉన్నప్పుడు ఆయనతో కలిసి మీ పుట్టింటికి వెళ్తూవుండండి. అప్పుడు ఆయనకూ గౌరవంగా ఉంటుంది. మీకూ, మీ తల్లిదండ్రులకు కూడా గౌరవంగా ఉంటుంది. ఇక ఏమీ తోచకపోతే చదువుమీద ఆసక్తి వుంటే డిగ్రీ చదవటమో, లేక ఏదైనా చేతివృత్తి నేర్చుకోవటమో చేస్తుండండి. మీ వారికి మీపై గల ప్రేమాభిమానాలను నిలుపుకునే దిశగా ప్రయత్నాలు చేయండి.

నా వయసు 20. నేను కో-ఎడ్యుకేషన్ కాలేజీలో చదువుతున్నాను. నేనొక అబ్బాయిని ప్రేమించాను. అయితే అతనికి ఇంకా చాలామందితో స్నేహాలున్నాయని తెలిసింది. అతనికి ఎయిడ్స్ వంటి రోగాలు ఏవైనా ఉన్నాయేమోనని నాకు భయంగా వుంది. నేను అతన్ని పెళ్లి చేసుకోవచ్చా? -

– అనూష, అనంతపురం.

అతనికి వేరే వారితో సంబంధాలున్నాయని మీరు అనుమానిస్తున్నారా? లేక నిజంగానే ఉన్నాయా? ఉంటే ఒకసారి డాక్టర్ని సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవటం మంచిది. ఎందుకంటే అది ఒకసారి వస్తే ఇక దానికి చికిత్స లేదు. అప్పుడు మీకే కాదు, మీ పిల్లలకు కూడా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం వుంది. కాబట్టి మీరు అతన్ని పెళ్లి చేసుకోవాలని బలంగా అనుకుంటున్నట్లైతే, వెంటనే అతన్ని డాక్టర్ని సంప్రదించి టెస్ట్ చేయించుకోమని చెప్పండి. ఒకవేళ అతను ఒప్పుకోకపోతే పెద్దవారితో చెప్పి టెస్ట్ చేయించుకోవడానికి ఒప్పించండి. అప్పటికీ అతను ఒప్పుకోకపోతే అతన్ని వివాహం చేసుకోవటంపై పునరాలోచించండి. అయినా మీరింకా చదువుకునే వయసులో వున్నారు. ముందు మీ చదువును పూర్తిచేసుకోండి. ఆ తర్వాత మీ కాళ్ళపై మీరు నిలబడడానికి ప్రయత్నించండి. ఆ తర్వాత ప్రేమ, పెళ్ళి గురించి ఆలోచించండి.

నేను ఒక ప్రైవేటు స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాను. ఒకతనిని ప్రేమిస్తున్నాను. అతనితో శారీరక సంబంధం కూడా పెట్టుకున్నాను. అయితే అతనికి వాళ్ళ తల్లిదండ్రులు వేరే సంబంధం చూస్తున్నారు. అతను మా పెళ్ళి గురించి చెప్పడానికి ధైర్యం చేయలేకపోతున్నాడు. ఈలోగా నన్ను మరొక వ్యక్తి ఇష్టపడుతున్నానని అన్నాడు. ఆ విషయం ఇతనికి తెలిసి 'అతన్నే పెళ్ళి చేసుకో' అని సలహా ఇస్తున్నాడు. నాకు ఏం చేయాలో తోచటం లేదు.

– శిరీష, గుంతకల్లు.

మీరు మిమ్మల్ని ప్రేమిస్తున్న మొదటి వ్యక్తి గురించి, అతని మనస్తత్వాన్ని గురించి ఆలోచించండి. అతను మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తున్నాడా? లేక కేవలం శారీరక సంబంధం కోసమే మిమ్మల్ని ప్రేమిస్తున్నట్లు నటిస్తున్నాడా? ఎందుకంటే మీకు గర్భం వచ్చిందంటే అతను కంగారు పడకపోగా గర్భనిరోధక మాత్రలు వేసుకోమని సలహా ఇవ్వటం, మరో వ్యక్తి మిమ్మల్ని ప్రేమిస్తున్నాడని తెలిసి అతన్నే పెళ్ళి చేసుకోమనటం, వాళ్ళ ఇంట్లో పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్నా కూడా మీ ప్రేమ విషయం ఇంట్లో చెప్పకపోవటం అతని ప్రేమను సందేహించేలా చేస్తున్నాయి. ఇక రెండో వ్యక్తి గురించి. అతనికి మీ ప్రేమ వ్యవహారం తెలిసే అతను మీతో పెళ్ళికి అంగీకరించాడా? లేక ఈ విషయాలేమీ అతనికి తెలీదా? ఒకవేళ తెలియకపోతే ఈ విషయాలన్నీ అతనికి చెప్పండి. అయినా అతను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటానని అంటే అప్పుడు మీరు అతనితో పెళ్ళికి సిద్ధపడవచ్చు. లేకపోతే ఈ ఇద్దరు ప్రేమికుల గోల మీకు తప్పుతుంది. మీకూ భవిష్యత్తులో ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందీ తలెత్తదు.

సమ స్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా?
అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.
సైకాలజిస్ట్ **శ్రీ హిప్నోకమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

మరో సాంకేతిక విప్లవం వచ్చేస్తోంది



పారిశ్రామిక విప్లవం తరువాత ప్రపంచం అనేక సాంకేతిక విప్లవాలు చూసింది. అణు సాంకేతిక రంగంలోనూ, అంతరిక్ష రంగంలోనూ విప్లవాత్మక మార్పులు చూసింది. వీటితోపాటు వచ్చిన 'ఎలక్ట్రానిక్స్ విప్లవం' మానవుల జీవన విధానాన్నే మార్చేసింది. వీటన్నిటికీ మించిన మరో సాంకేతిక విప్లవంవైపు ప్రపంచం ఇప్పుడు ఉరుకులు పరుగులతో సాగిపోతోంది. నిజానికి ఈ కొత్త సాంకేతిక విప్లవం గతంలోని పారిశ్రామిక విప్లవం మాదిరిగానే ప్రపంచంలో అనేక సామాజిక మార్పులకు కారణమయ్యే అవకాశం ఉంది. ఈ కొత్త విప్లవాన్ని 'సూక్ష్మ సాంకేతిక' (నానోటెక్నాలజీ) విప్లవం అంటున్నారు. ఈ రంగంలో ఇటీవల జరుగుతున్న కొత్త కొత్త ఆవిష్కరణలు దేశదేశాల శాస్త్రవేత్తలనూ, పారిశ్రామికవేత్తలనూ, ప్రభుత్వాలనూ పరుగులు తీయిస్తున్నాయి. పదేళ్లలో ఈ రంగంలో వచ్చే మార్పులను ఊహించుకుని ఇప్పటినుండే పశ్చిమదేశాలు దీన్ని వ్యాపారంగా మలచుకోడానికి సన్నాహాలు చేస్తున్నాయి. 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' (నానోటెక్నాలజీ) వ్యాపారంగా కొందరికి కనబడుతుంటే, మరికొందరు పారిశ్రామిక, వ్యవసాయ, ఆరోగ్య, కమ్యూనికేషన్స్ రంగాల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానం సృష్టించే అద్భుతాలకోసం ఎదురు చూస్తున్నారు. కొందరేమో ఈ 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' (నానోటెక్నాలజీ) తెచ్చే ప్రమాదాలగురించి ఇప్పటినుండే హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ఇంతకీ ఇంతగా సంచలనం సృష్టిస్తోన్న ఈ 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' ఏమిటి? నిజానికి ఈ ఆధునిక యుగంలో కూడా దీని గురించి సామాన్యులకు తెలిసింది చాల కొంచెమే కావడం విచిత్రం.

'నానో' అనేది గ్రీకు పదం. అంటే మరుగుజ్జు అని అర్థం. ఇంగ్లీషులో ఒక మీటరులో శతకోటి వంతును 'నానో మీటర్' అంటారు. అంటే ఒక మీటరును వందకోట్ల ముక్కలు చేస్తే అందులో ఒక ముక్కన్నమాట. ఎంత చిన్నదో ఊహించుకోండి. మన ఊహకు తట్టాలంటే దీన్ని మరో విధంగా కూడా చెప్పుకోవచ్చు. నానో మీటర్ అంటే మన తలమీద వెంట్రుక వ్యాసంలో 80,000 వంతు. లేదా ఒక ఈగ శరీరం మీద ఉన్న నూగు రోమంలో 10,000 వంతు. సాధారణంగా అణువులనూ, పరమాణువులనూ నానో మీటర్ పరిమాణాల్లో కొలుస్తారు. హైడ్రొజన్ పరమాణువు పది నానోమీటర్ల పరిమాణంలో ఉంటుంది. ఇంత సూక్ష్మమైన పదార్థాలతో తయారుచేసే పరికరాలనే 'సూక్ష్మ పరికరాలు' (నానోటూల్స్) అంటున్నారు. ఈ 'సూక్ష్మ పరికరాల'తో వస్తువులను తయారుచేయడాన్ని 'అణు వస్తూత్పత్తి' (మాలిక్యులార్ మాన్యుఫ్యాక్చరింగ్) అంటున్నారు. అంటే 'సూక్ష్మ పరికరాల' (నానో టూల్స్)తో అణువులను మనకు కావలసిన డిజైన్లలో అమర్చడంద్వారా కావలసిన వస్తువులను ఉత్పత్తి చేయడమన్న మాట. ఈ రకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని 'అణు సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' (మాలిక్యులార్ నానో టెక్నాలజీ-ఎంఎన్‌టి) అంటున్నారు.

'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం'వల్ల జరిగే మేలు ఏమిటి? ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న కంప్యూటర్ల పరిమాణంలో శతకోటి వంతు పరిమాణం గల కంప్యూటర్లను దీనితో నిర్మించవచ్చు. ఇప్పుడు ఉపయోగిస్తున్న విద్యుత్తులో పదిలక్షల వంతు విద్యుత్తును ఉపయోగించుకుని ఆ కంప్యూటర్లు, ఇప్పటి కంప్యూటర్లు చేస్తున్న అన్ని పనులనూ చేయగలుగుతాయి. ఇప్పుడుత్పత్తి అవుతున్న ఉక్కుకు వంద రెట్లు పటిష్టమైన ఉక్కును ఈ సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తి చేయవచ్చు. నీటిని శుభ్రం చేయాలంటే వాటర్ ఫిల్టర్లు ఉపయోగిస్తున్నాం. కాని 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' (నానోటెక్నాలజీ)తో తయారుచేసే వాటర్ ఫిల్టర్లు నీటిలో ఒక్క బాక్టీరియా కూడా లేకుండా శుద్ధి చేయగలుగుతాయి. అవి కూడా చాలాచాలా చౌకగా లభిస్తాయి. 'సూక్ష్మ కంప్యూటర్ల' (నానోకంప్యూటర్స్)తో తయారయ్యే 'సూక్ష్మ మరమనుషులు' (నానోరోబోలు) వైద్య రంగంలోనూ, వ్యసాయ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తెస్తాయి. ఈ సాంకేతిక పరిజ్ఞానంవల్ల శరీరంలో ఏ భాగంలో వ్యాధి ఉందో కణాలతో సహా గుర్తించి 'సూక్ష్మ మరమనుషులను' (నానోరోబోలను) అక్కడకు పంపి కావలసిన కణాలకు మాత్రమే కావలసిన పద్ధతిలో చికిత్స చేయవచ్చు. దీనివల్ల చాలా వ్యాధులకు శస్త్ర చికిత్స అవసరమే లేకుండా పోతుంది. మానవ శరీరంలోని ఏ భాగంలోకైనా 'సూక్ష్మ మరమనుషులు' వెళ్లగలుగుతాయి. మందులకు బదులు అవి వెళ్లి బాగుచేసి తిరిగి వస్తాయి. వ్యవసాయరంగంలో కూడా 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' అనేక మార్పులు తేనుంది.

ఈ పరిజ్ఞానం అన్ని రకాల వస్తువుల తయారీని చాలా సులభతరం చేస్తుంది. అతి చౌకగా మార్చేస్తుంది. ఏ వస్తువైనా క్షణాల్లో భారీ ఉత్పత్తి (మాస్ ప్రొడక్షన్) చేయగలగడం దీనివల్ల సాధ్యమవుతుంది. ఈ ఉత్పత్తికి కూడా పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు అక్కరలేదు. ఒక డెస్క్ మీద ఫ్యాక్టరీ పెట్టేయవచ్చు. ఒక వస్తువు చేయడానికి నమూనా రూపొందించి, ప్రాథమిక వస్తువు (ప్రోటోటైపు) ఉత్పత్తి అయిన వెంటనే లక్షలు, కోట్ల సంఖ్యలో వస్తువులను అతి చౌకగా ఉత్పత్తి చేయవచ్చు.

ఇంతటి ఉపయోగకరమైన 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' (నానోటెక్నాలజీ) పరిశోధనల్లోనూ పశ్చిమదేశాలే ముందంజలో ఉండడమే ఇప్పుడు ప్రపంచ మానవాళికి విచారంగా మారిన విషయం. ఏ దేశంలోనైతేనేం అందరికీ ఉపయోగమే కదా అనుకోవచ్చు. కాని పశ్చిమదేశాలు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్నయినా తమ గుప్పెట్లో పెట్టుకుని, దాన్ని మానవాళిని నాశనంచేసే ఆయుధాలకోసం ఉపయోగిస్తున్నాయి. ఆ ఆయుధాలను ఉపయోగించుకుని వర్ధమాన దేశాల ప్రజలను లొంగదీసుకుంటున్నాయి. వాళ్లను లొంగదీసుకుని ఆ సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చే వస్తువులను వ్యాపార సరుకులుగా మార్చి వాళ్లకే బలవంతంగా ఎక్కువ ధరలకు అమ్ముకుని లాభాలు గడిస్తున్నాయి. ప్రస్తుతం ఈ 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' విషయంలో కూడా అలాగే జరుగుతుందేమోనని ఈ రంగంలోని నిపుణులు భయపడుతున్నారు. పైగా ఈ సాంకేతిక పరిజ్ఞానం సైనిక రంగంలోనే కాకుండా ఇతరత్రా కూడా దుర్వినియోగమై మానవాళికి ప్రమాదంగా మారే అవకాశమూ ఉంది. ఏ సాంకేతిక పరిజ్ఞానమైనా అంతే కదా! దాన్ని మానవాళి మంచికోసం ఉపయోగించుకుంటామా లేక వినాశనానికా అనేది మన చేతుల్లో ఉంది. సాంకేతిక పరిజ్ఞానం ఏదైనా మానవుల ఉమ్మడి ఆస్తిగా ఉంటే అది అందరికీ ఉమ్మడిగా ఉపయోగపడుతుంది. అలాగాక కొద్దిమంది స్వంత ఆస్తిగా ఉంటే అది వారి లాభాలకోసం మాత్రమే ఉపయోగపడుతుంది. లాభాలకోసం ఎంతటి దారుణాలకైనా ఒడిగడుతుంది.

కొసమెరుపు : మనదేశం కూడా 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం' సంపాదించే పరిశోధనలో ముందుండాలని మన రాష్ట్రపతి అబ్దుల్ కలాం పదేపదే చెబుతున్నారు. అయితే ఆయన కూడా సైనిక రంగంలో దాని ఉపయోగాలగురించే మాట్లాడుతున్నారు.

కొత్త పుస్తకాలు

మానేరు నానీలు



అక్షరం తాలూకు వికారమేదో కలిగినప్పుడే అక్షరం నాలుక్కాలాలు గుర్తుండిపోతుంది. అలా అక్షరాలను పేర్చే కవి, రచయితా గుర్తుండి పోతారు. రచయిత కంటే 'కవి'కి సూటిగా, సంక్షిప్తంగా, పదచిత్రాన్ని పాఠకుల మెదళ్లలో చిత్రించే వీలు ఎక్కువ ఉంటుందేమో. ఈ వెసులుబాటు కవి ఎంచుకున్న విషయం, శిల్పాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కవితలు చదువుతున్నప్పుడు తన గురించో, తోటివారి గురించో, తన ప్రాంతం గురించో ఎవరో చెబుతుంటే విన్నట్టుంటుంది. ఇలాంటి కవితల్ని రాయాలంటే, ఆ వాతావరణంవల్ల జీవితం మలుపు తిరగడమో, గాయపడడమో, ఒకవేళ అలాంటి సంఘటనకు సంబంధమున్న వ్యక్తుల్ని దగ్గరగా తడమడమో సంభవించాలి. అలాంటిదే మానేరు నానీల్లో చోటుచేసుకుంది. కవి జిందం అశోక్ పల్లె జీవితాన్ని ఉన్నదున్నట్లు చిత్రించాలనే తపనే అందులో ఆర్తిని, సజీవతను నింపింది. ఒక్కమాటలో చెప్పాలంటే 'మానేరు నానీలు' తెలంగాణా అంతరంగాన్ని ఆవిష్కరించాయి. 'తొలిపొద్దు/ మేల్కొనే పల్లెపిల్ల/ వెంటనే/ నోట్లోవేపపుల్ల' – ఇలా ఈ నానీలు పల్లె జీవనచిత్రాన్ని చూపుతాయి.

కవి కుంచె వేసిన ఓ చిత్రపటం చూడండి. భూగోళానికి / గుండె ఆపరేషన్/ ఓజోన్ పొర/ విలవిల. ఈ నానీలో కవికి ప్రకృతిపై ఉన్నప్రేమ, ఆ ప్రకృతి పొగచూరుతున్నప్పుడు కలిగే ఆవేదన కనిపిస్తుంది. పొక్కిలివడ్డ ఇంటి ముంగిళ్ల సమాచారాన్ని తనదైన భాషలో పాఠకునికి అందించిన జిందం అశోక్ మరిన్ని 'నా–నీ' విషయాలను అందిస్తాడనీ, ఆ క్రమంలో ఆర్తిని నింపుతాడనీ ఆశిద్దాం.

– సైదులు ఐనాల

(మానేరు నానీలు, కవి: జిందం అశోక్ వెల : రు. 30/-, ప్రతులకు: సిరిసిల్ల, కరీంనగర్)



అక్షర తపస్సు

షేక్ మహబూబ్‌వలి

వెల:30/-, పేజీలు:121

ప్రతులకు :

షేక్ మహబూబ్‌వలి (రైల్వే గేట్)

రైల్వే క్వార్టర్స్ 37/ఎ,

నరసరావు పేట 522 601

గుంటూరు జిల్లా.

బంగారు రెక్కలు

డి.కె. చదువుల బాబు

వెల:25/-

పేజీలు: 46

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

సాహితీస్రవంతి

భద్రాచలం శాఖవారు ప్రచురించిన ఈ సంకలనంలో 108మంది కవుల కవితలు చోటు చేసుకున్నాయి. ఈ పుస్తకంలో సీనియర్ కవులతో బాటు వర్ధమాన కవులూ తమ కలాన్ని ఝళిపించారు. ఈ సంస్థవారు ఏటేటా కవితా సంకలనాలు వెలువరించడం విశేషం. 'అంజలి' అనే కవితను ఆనందరావుగారు కవితాంజలితో ప్రారంభిస్తే 'సేతువు' అనే కవిత రాసి డా॥ ఎస్వీ సత్యనారాయణగారు కవన సేతువు నిర్మించి గ్రంథానికి ముగింపు పలికారు.

భద్రాచలం నుంచి వెలువడ్డ భద్రాద్రికలాలు రానురాను కవిత్వపరంగా బలాన్ని పుంజుకోవడం ఈ సంపుటిలో మనం చూస్తాం. అమ్మమీద ముగ్గురు కవులు రాసిన మూడు కవితలు అమ్మదనాన్ని కమ్మగా ప్రదర్శించాయి. అనేక శీర్షికలలో మతోన్మాదం, ఉగ్రవాదం, సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణలకు వ్యతిరేకంగా కవులు నినదించారు.

ఇంకా ఈ సంకలనంలో తెలుగునేల, భాష, ఆచార వ్యవహారాలు, పల్లె పట్టణ బతుకుల గమనాన్ని దర్శించగలుగుతాం. స్పృహ అనే కవితలో అవనిగడ్డ సూర్యప్రకాష్ ఇలా అంటారు. 'అంతకంతకు పెచ్చరిల్లే తీవ్రవాదం/ రక్తపుమడుగులో స్నానమాడుతోంది నగ్నంగా'

'చెలిమి' అనే కవితలో ఎల్లటి తిరుపతి రెడ్డి స్నేహమెంత తీయనిదో అందంగా వివరించారు. ధారాశుద్ధి గల కవిత్వం ఇది. 'మనుషులెళ్ళిపోయినా/ మమతలుండిపోతాయి ఆ మమతల మకరందం/ మరిచిపోని జ్ఞాపకం'

బీర శ్రీనివాస్ కవితలో నేటి సమాజంలో స్త్రీపై కొనసాగుతున్న అన్యాయాన్ని దృశ్యమానం చేశారు. వదలి రాధాకృష్ణగారు సునామి వల్ల కలిగిన అపార నష్టాన్ని, అనుభవించిన బాధల్ని 'జలఖడ్గం' అనే కవితలో ఎలుగెత్తి చాటారు. ఇంకా పేపర్ బాయ్ మీద కావూరి పాపయ్య శాస్త్రి గారి కవిత సామాజిక స్పృహతో సాగింది. సీనియర్ కవి ఒరిస్సాకు చెందిన గుండాన జోగారావు 'మౌనం – ఒక నేరం' అనే కవితలో 'ఓ మనిషీ చైతన్యవంతుడివై ముందుకుసాగు' అని కర్తవ్యాన్ని నిర్దేశించారు. లలితా శ్రీనివాస్, లీలాకుమారి, అనీల కవితల్లో సామాజిక స్పృహ, జీవితంలో అసమానతలను చర్చించారు.

ఈ సంకలనం ద్వారా సంకలనకర్తలు అన్ని ప్రాంతాల కవులను వరుసగా కూర్చి భిన్నత్వంలో ఏకత్వం సాధించే ప్రయత్నం చేశారు. ఎన్.సి.హెచ్. చక్రవర్తి వంటి వారి సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ సాహితీ సమారాధనా యజ్ఞంలో పాల్గొన్న కవులందర్నీ అభినందిస్తూ, వీరు భవిష్యత్తులో మరిన్ని మంచి సంకలనాలను తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

– డా॥ మంతెన

(కవుల పక్షం (కవితా సంకలనం), సంపాదకులు : మాల్యశ్రీ తాతోలు దుర్గాచారి, వెల: 100/-, పేజీలు 128, ప్రతులకు : మాల్యశ్రీ, ఇం.నెం. 13-4-201/1, అశోక్ నగర్ కాలనీ, భద్రాచలం, ఖమ్మం జిల్లా - 507111. ఇంకా దుర్గాచారి, ఇం.నెం. 19-4-61/4, గాంధీనగర్, రెండవ వీధి, క్రాంతి విటివి దగ్గర, గొల్ల గట్టు రోడ్డు, భద్రాచలం ఖమ్మం జిల్లా)

రుచి

ఉల్లి బజ్జీలు

కావలసిన పదార్థాలు

ఉల్లిపాయలు

చక్రాలుగా తరిగినవి	-	రెండుకప్పులు
శనగపిండి	-	ఒక కప్పు
బియ్యప్పిండి	-	అరకప్పు
బేకింగ్ సోడా	-	పావుస్పూన్
పసుపు	-	చిటికెడు
కొత్తిమీర తురుము	-	కొస్త
కారం	-	ఒకస్పూన్
ఉప్పు	-	తగినంత
నూనె	-	సరిపడినంత

తయారు చేసే పద్ధతి

ఉల్లిపాయలను ముందుగా కడిగి చక్రాలుగా తరగాలి. కొద్దిగా ఉప్పు కలిపి పక్కనుంచాలి. పది నిమిషాల తరువాత దీనిలో నూనె తప్ప పైనచెప్పిన అన్నీ వేసి కొంచెం నీరు పోసి చిక్కగా కలుపుకోవాలి. బాణలిలో నూనె కాగనిచ్చి కలిపివుంచిన పిండిని బజ్జీల వలె వేసి ఎర్రగా వేయించి తీయాలి. ఇవి చాలా రుచిగా ఉంటాయి.

ఆలూ మైసూర్ పాక్

కావలసిన పదార్థాలు

బంగాళాదుంపలు	-	500గ్రాములు
పాలు	-	రెండు కప్పులు
పంచదార	-	300 గ్రాములు
నెయ్యి	-	రెండు కప్పులు

తయారు చేసే పద్ధతి

మొదట ఓ గిన్నెలోకి పంచదార తీసుకొని కొంచెం నీరు పోసి పాకం పట్టుకోవాలి. బంగాళాదుంపలను ఉడికించి పొట్టు తీసి చిదిపి ముద్దగా చేసుకోవాలి. దీనిని ఇందాకటి పంచదార పాకంలో బాగా కలియబెట్టి సిమ్‌లో పెట్టి ఉడికించాలి. మధ్యమధ్య నెయ్యి వేస్తూ పాకంలా దగ్గరగా అయ్యే వరకు ఉడికించాలి. బంగారు రంగు వచ్చిన తరువాత ఒక పళ్ళానికి నెయ్యిరాసి ఈ మిశ్రమాన్ని అందులో పోయాలి. వేడిమీదే చాకుతో గాట్లు పెట్టుకోవాలి. చల్లారాక ముక్కలుగా వచ్చేస్తాయి.

- జ్యోతి, ఖమ్మం

తాబేలు గుడ్డు



శాఖమూరి శ్రీనివాస్

పూర్వం సముద్రం ఒడ్డున కొత్తపట్నం అనే పల్లెటూరు ఉండేది. ఆ ఊళ్లో వాళ్లంతా మత్స్యకారులే! సముద్రంపై వేటకు వెళ్లి చేపలు, రొయ్యలు...లాంటి జలచరాలను పట్టి తెచ్చి, అమ్మి పొట్ట పోసుకునేవారు. వారిలో బాలరాజు కూడా ఒకడు. కడుపు నింపుకోవడానికి వేటకు వెళ్తున్నా, జీవులంటే అతనికెంతో ప్రేమ. అందుకే చేపల వేటను మానేశాడు. కానీ వేరే పని మీద సముద్రంలోకి వెళ్తుండేవాడు.

అలాంటి బాలరాజు ప్రతి సంవత్సరం ఓ మంచిపని చేసేవాడు. ఏడాది మొత్తమ్మీద ఒక నెలలో మాత్రమే తాబేళ్లు సముద్రంలో నుండి బయటికొచ్చేవి. ఒడ్డున వున్న ఇసుకలో గుంతలు తవ్వి, గుడ్లు పెట్టేవి. మళ్లీ ఈ గుంతలను ఇసుకతో మూసేసి సముద్రంలోకి వెళ్లిపోయేవి. ఇదంతా రాత్రిపూటే జరిగేది. కొంతకాలానికి ఆ గుడ్లు పొదగబడి పిల్ల తాబేళ్లు బయటికొచ్చేవి. ఆ తర్వాత సముద్రంలోకి వెళ్లిపోయేవి.

తాబేలు గుడ్లకు గిరాకీ ఎక్కువగా ఉండేది. అందుకే తాబేళ్లు గుడ్లు పెట్టే నెలలో సముద్రపు ఒడ్డంతా వ్యాపారులతో నిండిపోయేది. నాలుగు డబ్బులు ఎక్కువ వస్తాయనే ఆశతో మత్స్యకారులు రాత్రింబవళ్లు గుడ్ల వేటకెళ్లేవారు. దొరికిన వాటిలో కొన్నింటిని తమకు ఆహారంగా అట్టిపెట్టుకొని, మిగతావాటిని వ్యాపారులకు అమ్మేవాళ్లు. అయితే... గుడ్లను సొంతం చేసుకోవడంలో మత్స్యకారులకు ఓ నియమం ఉండేది. ఎవరికి దొరికిన గుడ్లు వారికే సొంతం. పంపకాల్లేవు.

బాలరాజు కూడా తాబేళ్ల గుడ్ల కోసం వెతికేవాడు. అయితే వాటిని అందరిలా అమ్మకుండా, పొదిగించి పిల్లల్ని క్షేమంగా సముద్రంలోకి వదిలేవాడు. దాంతో మిగతావారు అతని పనులు చూసి ఎగతాళి చేసేవారు. ఎవరేమనుకున్నా బాలరాజు పట్టించుకునేవాడు కాదు. ఇలా చాలా సంవత్సరాలు చేశాడు. మొదట్లో వింతగా అనిపించినా... క్రమేపీ అతని పనులను ఇతరులు పట్టించుకోవడం మానేశారు.

బాలరాజుకు ఓ కూతురుంది. ఆ అమ్మాయికి పెళ్లి వయసు రావడంతో సంబంధాలు వెతికాడు. చివరకు ఓ సంబంధం ఖాయమయ్యింది. అయితే చేతిలో చిల్లిగవ్వలేదు! పెళ్లికి కావాల్సిన సరుకులు, నగలు ఎలా తీసుకురావాలో అతనికర్థం కాలేదు.

ఆ రోజు రాత్రి... ఇంట్లో అందరూ నిద్రపోతున్నారు. బాలరాజు మాత్రం కూతురు పెళ్లి గురించే ఆలోచిస్తూ పడుకున్నాడు. ఇంతలో తలుపు చప్పుడయ్యింది. వెళ్లి చూస్తే... ఎదురుగా ఎవరూ కనిపించలేదు.

తలుపు మూస్తుండగా.... "బాలరాజూ...! నేను నీ కోసమే వచ్చాను. నన్ను ఇంట్లోకి రమ్మనకుండా వెనక్కి పంపుతావా?" అన్న మాటలు వినబడ్డాయి. ఆ మాటలు వచ్చిన వైపు చూసిన బాలరాజు ఆశ్చర్యపోయాడు. గడపకు ఎదురుగా ఓ పెద్ద తాబేలు ఉంది. దానిని లోపలికి పిలిచి తలుపేశాడు. నిద్రపోతున్న వారికి మెలకువ రాకుండా తాబేలు మెల్లగా ఇలా చెప్పింది.

"మిత్రమా....! నీ సహాయం వల్ల మా జాతి కొంతైనా మిగిలి ఉంది. నీకు మేం ఎంతో ఋణపడి ఉన్నాం. కూతురి పెళ్లి విషయంలో కష్టాలు ఎదురైన విషయం తెలిసింది. ఉడతాభక్తిగా నీకు ఈ చిన్న బహుమతి ఇచ్చి వెళదామని వచ్చాను" అంటూ కాలివేళ్ల మధ్య దాచిన బంగారు గుడ్డును తీసి బాలరాజు చేతిలో పెట్టింది.

బాలరాజు ఎంతో ఆశ్చర్యపోయాడు! తాను చేసిన చిన్న సాయానికి ఇంత ఉపకారం జరుగుతుందని అతను ఎన్నడూ ఊహించలేదు. బంగారు గుడ్డు తీసుకుని, తాబేలును సంతోషంగా సాగనంపాడు. అనుకున్న సమయానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కూతురి పెళ్లి జరిపించాడు.